
# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 23, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు


**వనం నుండి జనంలోకి చేరిన సమ్మక్క**

**డోలు వాయిద్యాలు, మేళతాళాలు, తుపాకీ కాల్పుల నడుమ గుట్ట నుండి గద్దెకు**

**భక్తుల పుణ్యస్నానాలతో పులకరించిన జంపన్నవాగు**

**ప్రభుత్వం తరుపున మొక్కులు సమర్పించిన మంత్రులు, కలెక్టర్ త్రిపాఠి**

**నేడు తల్లులకు మొక్కులు చెల్లించనున్న భక్తులు**

మేడారం, ప్రభాతవార్త : కోట్లాది మంది భక్తులు కోరిన కోరికలను తీర్చే సమ్మక్క తల్లి ఆదిపరాశక్తి అవతరించింది. రెండు రోజులుగా ఎప్పుడా అని భక్తులు ఎదురుచూస్తున్నారు. బుధవారం సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు, జంపన్నలు గద్దెలకు చేరారు. సమ్మక్కను గురువారం రాత్రి తరలించుటకు చిలకలగుట్టకు పూజారులు చేరారు. ఊరిలోని సమ్మక్క గుడికి అడేరాలు (దేవుని కండలు)లతో సమ్మక్క ప్రధాన పూజారి సిద్దబోయిన మునేందర్ ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆడబిడ్డలు, ముత్తైదువులు నూతన వ్త్రసాలను ఆడబిడ్డకు సమర్పించి పూజార్లతో పాటు డోలు వాయిద్యాలతో గుడికి పయనమయ్యారు. సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి అక్కడి నుండి డోలు వాయిద్యాలతో ఊరిలోని గుడికి వెళ్ళారు. సమ్మక్కదేవత ఆగమనానికి ముందుగా దేవుని కుండలను గుడిలో ఉంచి దూప, దీప నైవేధ్యం చేశారు. ఆ తరువాత గద్దెలకు చేరుకుని పసుపు, కుంకుమలు పెట్టి మొక్కులు సమర్పించారు. దేవుని కుండలను ఊరేగింపుగా తీసుకుని వెళ్తున్న తరుణంలో పూజార్ల ఇండ్లలోని ముత్తైధువులు, ఆడబిడ్డలు, నీళ్ళారపోసి దీవెనలు అందుకున్నారు.

# ఆదిపరాశక్తి అవతరించిన వేళ..

## పుడమి తల్లిపై పులకరించిన పున్నమి వెన్నెల



2 లో..

**పెరిగిన పోస్టుల సంఖ్య**

**పాత అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలి**

**గతంలో జారీ చేసిన నోటిఫికేషన్ రద్దు**

## నేటి నుండి గ్రూప్ I


# దరఖాస్తుల స్వీకరణ



ప్రభాతవార్త, సూర్యాపేట : రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖల్లో గ్రూప్ I ఉద్యోగాల భర్తీకి గాను తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. గతంలో జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దీంతో కొత్తగా నోటిఫికేషన్ జారీ చేయడంతో అభ్యర్ధులు ధరఖాస్తులు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. నేటి నుండి మార్చి 14వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో అర్హులైన అభ్యర్ధులు ధరఖాస్తులు చేసుకోవచ్చు.ఈ మేరకు ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొంది. వివిధ శాఖల్లో 563 ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయనుంది. 2022 ఏప్రిల్ 26న జారీ చేసిన నోటిఫికేషన్‌ను ప్రభుత్వం రద్దు

2 లో..

## కుక్కల దాడిలో జింక మృతి



2లో...

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: నాగార్జునసాగర్ అటవీ ప్రాంతంలో కుక్కల దాడిలో జింకలు మృతి చెందుతున్న ఘటనలు తరచూ జరుగుతున్నాయి. గత 8వ తేదిన జింక మృతి చెందగా తాజాగా తిరుమలయ గుట్ట సమీపంలో ఉన్న కుంకుడ చెట్టు తండా వద్ద కుక్కల దాడిలో మరో జింక మృతి చెందింది. వివరాల్లోకి వెళితే అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో భాగమైన నాగార్జునసాగర్ రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో కుంకుడ చెట్టు తండా వద్ద గురువారం తెల్లవారుజామున తిరుమలయ గట్టు సమీపంలోని పొలాల్లో కుక్కలు వేటాడాయి.

# నేటి నుండి గ్రూప్ I దరఖాస్తుల స్వీకరణ

(మొదటి పేజీ తరువాయి..)

కొత్తగా జారీ చేసిన నోటిఫికేషన్‌లో 18 శాఖల్లో 563 పోస్టులను భర్తీ చేయనుంది. ప్రిలిమ్స్, వ్రాత పరీక్షకు నేటి నుండి ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకునేలా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ స్పష్టం చేసింది. ఆన్‌లైన్ ధరఖాస్తుల్లో పొరపాట్లు చోటుచేసుకుంటే మార్చి 23 నుండి 27 వరకు ఎడిట్ ఆప్షన్ ప్రకారం సరిచేసుకోవచ్చు. ప్రిమిలరీ పరీక్షను ఈ ఏడాది మే, జూన్ మాసాల్లో నిర్వహించనున్నట్లు కమీషన్ స్పష్టం చేసింది. మెయిన్ పరీక్షలను ఈ ఏడాది సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో నిర్వహించనున్నారు. గతంలో జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఎంతోమంది అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకున్నారు. ఇంతకు ముందు ధరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు సైతం తిరిగి దరఖాస్తు చేసుకోవాలని టీఎస్‌పీఎస్సీ స్పష్టం చేసింది. ఫీజ్ మాత్రం చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొంది. మహిళలకు మాత్రం హారిజాంటల్ పద్దతిలో రిజర్వేషన్‌లు అమలు చేయనున్నారు. ఇంతకు ముందు ఎంతోమంది నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించాలని ధరఖాస్తులు చేసుకున్నారు. నోటిఫికేషన్ వెలుబడి దాదాపు రెండు సంవత్సరాలు కాగా అభ్యర్థులు ఇప్పటికే రెండు సార్లు ప్రిమరీ పరీక్షలు రాసారు. కొత్తగా నోటిపికేషన్ జారీ కావడంతో మూడవ సారి ప్రిలిమ్స్ రాయాల్సిన పరిస్థితి నెలకొంది. పరీక్షలు నిర్వహించే విధానం, సిలబస్, మార్కులు, తదితర విషయాలను టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో పేర్కొంది. మహిళలకు 33.3 శాతం రిజర్వేషన్ ప్రకారం పోస్టులను కేటాయించింది. మహిళల విషయంలో రిజర్వేషన్‌లను తప్పనిసరిగా అమలు చేయకతప్పదు. ప్రభుత్వం జారీ చేసిన గ్రూప్ 1 నోటిఫికేషన్‌లో డిప్యూటీ కలెక్టర్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు కేటగిరి 2 జిల్లా పంచాయతీ అదికారి రీజనల్ ట్రాన్స్‌పోర్ట్ అధికారి, కమర్షియల్ ట్యాక్స్ అధికారి, జిల్లా రిజిస్ట్రార్, ఎంపీడీవో, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ట్రెజరరీ గ్రేడ్ 2, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, జిల్లా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ డెవెలప్‌మెంట్ ఆఫీసర్, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి, మున్సిపల్ కమీషనర్ గ్రేడ్ 2, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్, డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ జైల్స్, తదితర పోస్టులను భర్తీ చేయనున్నారు. ఏఏ కేటగిరిలో ఎన్ని పోస్టులు ఉన్నాయి. వయో పరిమితి, ఫీజుల వివరాలు, వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ప్రస్తుతం జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా మరో 60 పోస్టులు పెరిగాయి. ప్రభుత్వం, పలు కోణాల నుండి ఆలోచించి చర్చించిన మీదటే పాత నోటిఫికేషన్‌ను రద్దు చేసి, కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. నిరుద్యోగుల ప్రయోజనం దృష్ట్యా నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. 2022 ఏప్రిల్ 26న జారీ చేసిన నోటిఫికేషన్‌లో 503 ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం నిర్ణయించింది. సుమారు 4లక్షల మంది ధరఖాస్తులు చేసుకున్నారు. 1:50 నిష్పాత్తిలో అర్హుల జాబితాను సైతం విడుదల చేసింది. టీఎస్‌పీఎస్సీ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు లీకేజీ వ్యవహారం బట్టబయలు కావడంతో పరీక్షలను ప్రభుత్వం రద్దు చేసిన సంగతి తెలిసిందే. పలువురు అభ్యర్థులు హై కోర్టును కూడా ఆశ్రయించారు. ఆ తరువాత అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేసి కొత్త కమీషన్‌ను ఏర్పాటు చేసి నోటిఫికేషన్ జారీ చేసింది. పాత నోటిఫికేషన్ రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇదిలా ఉండగా నోటిఫికేషన్ జారీ కావడంతో నిరుద్యోగ అభ్యర్థులు తిరిగి పుస్తకాలతో కుస్తీ పట్టేందుకు సిద్ధమయ్యారు. ఇంతకు ముందే వేలాది రూపాయలు వెచ్చించి కోచింగ్‌లను తీసుకున్నారు. తిరిగి నోటిఫికేషన్ రావడంతో కోచింగ్ సెంటర్‌ల బాట పట్టారు. ఎలాగైనా ఉద్యోగాలను పొందాలనే ఉద్ధేశ్యంతో పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. నేటి నుండి ధరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుండడంతో అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీని అమలు చేస్తుంది అనడానికి గ్రూప్ 1 నోటిఫికేషన్ జారీ చేయడం నిదర్శనం. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేసి కొత్త ఛైర్మన్, సభ్యులను ప్రభుత్వం నియమించింది. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించి నిరుద్యోగులు నష్టపోకుండా ఉండేందుకు పారదర్శకంగా ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది.

# ఆదిపరాశక్తి అవతరించిన వేళా ...

(మొదటి పేజీ తరువాయి..)

### చిలకలగుట్టకు వెళ్ళిన పోలీసు రోప్‌పార్టీ బలగాలు

సమ్మక్క దేవతను తీసుకువచ్చేందుకు రోప్ పార్టీ పోలీసులు, అభ్యుదయ సంఘం సభ్యులు తుడుందెబ్బ నాయకులు, పూజార్లు, గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాత చిలకలగుట్టకు చేరారు. బందోబస్తు కోసం జిల్లా ఎసీపన ఆధ్వర్యంలో ప్రత్యేక బలగాలను మొహరించారు. హైమస్ లైట్ల నడుమ ప్రభుత్వం తరుపున అదికారికంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐటిడిఏ పీవో అంకిత్, అదనపు కలెక్టర్ శ్రీజ, మరికొందరు అదికారులు మంత్రి సీతక్క గుట్టకు చేరుకున్నారు. భారీ ఎత్తున బలగాలు మొహరించడంతో భక్తులు దగ్గరికి రాకుండా నిరోధించగలిగారు. గుట్ట నుండి సమ్మక్క కిందకు రావడానికి సుమారు 2 గంటల సమయం పడుతుంది. ఈ విషయం తెలుసుకున్న భక్తులంతా పొలాలో నుండి చిలకలగుట్టకు చేరేందుకు ప్రయత్నించారు. లక్షలాది మంది భక్తులు చిలకలగుట్టకు చేరుకుంటే దేవత ఆగమనానికి కష్టంగా మారుతుంది. ముందు జాగ్రత్త చర్యగా పోలీసు అధికారులు పటిష్ట బందోబస్తును చేపట్టారు.

### వనం నుండి జనంలోకి చేరిన సమ్మక్క

కోట్లాది మంది భక్తులు కోరిన కోరికలు తీర్చే ఆదిపరాశక్తి అయిన సమ్మక్క తల్లి చిలకలగుట్టలో కొలువు దీని ఉంది. గురువారం రాత్రి అడవి నుండి ప్రభుత్వ లాంఛనాలతో గద్దెలకు చేరుకున్నారు. కోట్లాది మంది భక్తులు సమ్మక్క తల్లి రాకతో తనివితీరా మొక్కులను సమర్పించుకున్నారు. చిలకలగుట్ట నుండి మొదలుకొని గద్దెల వరకు కూడా రోడ్లన్ని భక్తులతో నిండిపోయాయి. ఇసుక పోస్తే రాలని విధంగా భక్తజనుల రాకతో అతలా కుతలం అయిపోయింది

### నేడు ముక్కోటి భక్తులు తల్లులకు మొక్కులు

సమ్మక్క సారలమ్మ తల్లులు గద్దెలకు చేరిన మరుసటి రోజే శుక్రవారం రోజున మొక్కులు చెల్లించుకుంటారు. తెలంగాణ రాష్ట్రమే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి వచ్చిన కోట్లాది మంది భక్తులు మొక్కులను సమర్పించుకుని తనివితీరా పూజలు చేస్తారు. వెళ్ళొస్తాం అమ్మ .. మమ్మల్ని దీవించవమ్మ .. చల్లంగా ఉన్నట్లయితే మళ్ళొచ్చే జాతరకు గద్దెలకు చేరుకుంటామని మొక్కులు ఇచ్చి పిల్లా పాపలతో మూట ముళ్ళె సర్దుకొని శుక్రవారం సాయంత్రం గమ్యస్థానాలకు చేరుకుంటారు.









# కుక్కల దాడిలో జింక మృతి

(మొదటి పేజీ తరువాయి..)

స్థానిక ప్రజలు గమనించి కుక్కలను తరమికొట్టారు. అప్పటికే జింత మృతి చెందింది. వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా వారు పోలీసులతో కలిసి ఘటన స్థలం చేరుకొని జింకను పరిశీలించి మృతి చెందినట్లు ధృవీకరించారు. జింకను వరుసగా మృత్యువాత పడుతున్నా వాటి సంరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వాటి రక్షణ చర్యలు తీసుకోకపోతే వాటి ఉనికి భవిష్యత్తు తరాలకు అందించే అవకాశం ఉండదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# క్రీడలతోనే మానసికోల్లాసం: ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి



**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**
క్రీడలతోనే మానసికోల్లాసం లభిస్తుందని ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సంత గ్రౌండ్‌లో ఎస్పిఎల్‌డిపిఎల్ ఆధ్వర్యంలోని జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడల్లో రాణిచాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేననని ఓడిపోయినా నిరుత్సాహ పడకూడదని, గెలిచామని గర్వపడ్డవద్దని సూచించారు. ఈ టోర్నమెంట్‌లో ప్రథమ బహుమతి రూ.56,789, ద్వితీయ బహుమతి రూ.32,100, తృతీయ బహుమతి రూ.15,432, మ్యాన్ ఆఫ్ ది సీరిస్ రూ.3,333లు హైఎస్ట్ సిక్సెస్ రూ.1,111 ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ సలహాదారు పసునూరి యుగేందర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, బచ్చనబోయిన యాదయ్యయాదవ్, బచ్చనబోయిన శ్రీనివాస్‌యాదవ్, రాకేష్‌గౌడ్, జితేందర్, సంగెపు మురళి, పసునూరి నరసింహచారి, లతీఫ్, రమేష్,రాజు, హరీష్, నవీన్, లక్ష్మయ్య, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# దైవ చింతనతో మానసిక ప్రశాంతత

ప్రతి ఒక్కరు చెన్నకేశవ స్వామి అనుగ్రహం పొందాలి
బీఆర్‌ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్



**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**
దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరు చెన్నకేశవ స్వామి అనుగ్రహం పొందాలని బీఆర్‌ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం కొండమేల్లపల్లి మండలం చెన్నారం గ్రామంలో చెన్నకేశవ స్వామి కల్యాణోత్సవం సందర్భంగా శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు రమావత్ తులసీరాం, మాజీ సర ్పంచ్ వెంకట్‌రెడ్డి, రమావత్ దీప్లా, నేనావత్ భద్రు, రమేష్, బొడ్డుపల్లి కృష్ణ, వెంకటేష్,విశ్వనాథం, పరిపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## కందాల రంగన్న ఆశయ సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలి : సిపిఎం

చౌటుప్పల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా స్వర్గీయ కందాల రంగారెడ్డి తన ప్రాణాలను సైతం అర్పించారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి అన్నారు. స్వర్గీయ కందాల రంగారెడ్డి 39వ వర్ధంతి వేడుకలను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రంగారెడ్డి స్మారక భవన్‌లో, పంతంగి, రెడ్డిబావి గ్రామాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి విగ్రహానికి, స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి ఎర్రజెండా నీడలో పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి రంగారెడ్డి చేసిన సేవలను కొనియాడారు. భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం, గీత కార్మికుల సంక్షేమానికి నిరంతరం పాటుపడిన ఘనత రంగన్నకే దక్కిందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగదేవి సైదులు, కందాల రవీందర్‌రెడ్డి, బండారు నరిసంహా, చీరిక సంజీవ రెడ్డి, రాగీరు కిష్టయ్య, బొజ్జ బాలయ్య, తడక మోహన్, గోశిక స్వామి, పల్లె మధుకృష్ణ, ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, ఎండి.పాషా, కొండె



శ్రీశైలం, బోయ యాదయ్య, ఉష్కాగుల శ్రీను, బీమిడి ప్రభార్‌రెడ్డి, చీరిక అలివేలు, సుక్క ముత్తమ్మ, రత్నం శ్రీకాంత్, ఎస్‌కె.మదార్, జక్కిడి అంజి రెడ్డి, పాటి యాదిరెడ్డి, దేప రాజు, జక్కిడి గోపాల్‌రెడ్డి, బత్తుల రమేష్ తదితరులున్నారు.

## ఘనంగా వెంకటేశ్వరస్వామి కళ్యాణం

గరిడేపల్లి, పిబ్రవరి 22 ప్రభాతవార్త



మండల కేంద్రమైన గరిడేపల్లిలో గురువారం స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. వేకువ ఝామునుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏట పిబ్రవరి నెలలో స్వామివారి కళ్యాణాన్ని నిర్వహిస్తారు. మాజి జడ్పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కన్నులపండుగగా జరిగింది. కళ్యాణం సందర్భం గా ఎదుర్కొళ్లు నిర్వహించారు. శ్రీదేవి,భూదేవి అమ్మవారి విగ్రహాలను, స్వామివారి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి ఎదుర్కొళ్లు కార్యక్రమాన్ని నిర్వహించారు.కళ్యాణం అనంతరం దాత ఓరుగంటి సుజాత శ్రీనివాస్ దంపతులు భక్తులకు ప్రసాదాలు పంపిణి చేశారు. సాయంత్రం స్వామివారి విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. కార్యక్రమంలో ఎంపిపి పెండెం సుజాత, మాజి ఎంపిపి పయిడిమర్రి రంగనాథ్,ఎడ్ల అంజన్‌రెడ్డి, బండా సీతారాంరెడ్డి, కానుగు విజయ్, ఆలయ అర్చకులు వేదాంత మోహన కృష్ణ మాచార్యులు, కృష్ణఫణి చార్యులు, సుదర్శన శ్రీనివాసా చార్యులు, ఫణి,రాజన్ ఆచార్యులు భక్తులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

చౌటుప్పల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన వారికి కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబాకర్ పథకాల కింద మంజూరు అయిన చెక్కులను శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత వ్ం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తూ మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకరానుందన్నారు. ఇప్పటికే ఉచిత బస్సు సౌకర్యం, వైద్య సహాయంను రూ.10 లక్షలకు పెంపు, మరో రెండు గ్యారంటీలు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. మునుగోడు అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో చౌటుప్పల్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరిక్రిష్ణ, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, కొరగోని లింగస్వామి, బండమీది మల్లేశం, కొయ్యడ సైదులుగౌడ్, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, ఉబ్బు వరమ్మ వెంటకయ్య, బొడిగె అరుణ బాలక్రిష్ణ, దండ హిమబిందు అరుణ్‌కుమార్, బత్తుల ఆంజనేయులు, రామాలయ కమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి, చెవ్వగోని వెంకటేశం తదితరులున్నారు.

## సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల కరపత్రాలు అవిష్కరించిన ఎమ్మెల్సీ



హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 22:

ఈనెల 25వ తేదీన నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో నిర్వహించే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాల కరపత్రాలను అల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్వర్యంలో గురువారం ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సాగర్ నియోజకవర్గం లోని బంజారా సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, మహిళా నాయకులు, విద్యార్ధి నాయకులు హాజరుకావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు అంగోతు భగవాన్ నాయక్, సంఘం నియోజకవర్గ అధ్యఉలు ధనావత్ భాస్కర్‌నాయక్, ప్రచార కార్యదర్శి రమావత్ రవినాయక్, మునినాయక్, దేవునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మోడీ గెలుపుతోనే దేశం అభివృద్ధి : కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

చౌటుప్పల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

ప్రపంచ దేశాలకు ధీటుగా భారత్ మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి మోడీ పాలన రావాలని బిజెపి కామారెడ్డి ఎమ్మెల్యే కాటెపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. మరోసారి మోడీ ప్రభుత్వం రావాలని ఆకాంక్షిస్తూ చేపట్టిన విజయ సంకల్ప యాత్ర శుక్రవారం రాత్రి చౌటుప్పల్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా మోడీ పాలనలో దేశం ప్రపంచ దేశాలకు ధీటుగా అభివృద్ధి చెందిందన్నారు. మరింత అభివృద్ధి చెందాలంటే మూడో సారి మోడీ రావాలన్నారు. తెలంగాణలో కుటుంబ పాలన అంతమైందని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఎంపీ అభ్యర్థుల గెలుపుతో తెలంగాణ సైతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి



సీనియర్ నాయకులు గంగిడి మనోహర్‌రెడ్డి, మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, కాసం వెంకటేశ్వర్లు, ప్రేమేందర్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరి వీరారెడ్డి, రామనగోని శంకర్, గుజ్జుల సురేందర్‌రెడ్డి తదితరులున్నారు.

## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి

గరిడేపల్లి, పిబ్రవరి 22 ప్రభాతవార్త



మండల కేంద్రమైన గరిడేపల్లిలో వచ్చే నెలలో జరగనున్న పదవతరగతి పరీక్షలు నిర్వహించే కేంద్రాలను మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందం ప్రసాద్, ఎంపిడివో వనజతో కలిసి గురువారం పరిశీలించారు. పరీక్షా కేంద్రాలకు అవసరమైన వసతులను కల్పించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గరిడేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు కస్తూర్భా పాఠశాలను పరీక్షలకోసం సిద్ధం చేయాలని కోరారు. పాఠశాల పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. అనంతరం గరిడేపల్లిలోని నర్సరీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి చత్రునాయక్, కస్తూర్భా పాఠశాల అధికారి శైలజ, ఏపివో సురేష్, పంచాయతీ అధికారి పోలె సురేష్,ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజి కాలువ నిర్మాణ పనులు ప్రారంభం

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. రూ.8 లక్షలతో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజి కాలువ పనులను ఎంపిపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బచ్చనగోని గాలయ్య, గ్రామ కార్యదర్శి నరేష్, జిల్లా నాయకులు మందుగుల బాలక్రిష్ణ, ఏపూరి సతీష్, జక్కిడి చంద్రారెడ్డి, ఉప్పల లింగస్వామి, ఎండి.నయర్, ఎండి.అడ్డు, రత్తుపల్లి యాదయ్య, జక్కల యాదయ్య, చిలుకూరి శ్రీను, ఉప్పల రాజయ్య, కృష ్ణ, నాగరాజు, నీల లింగస్వామి, కడారి యశ్వంత్ తదితరులున్నారు.



## నాగార్జునసాగర్ జలాశయంలో నీటి కుక్కల విహారం

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: సాగర్ జలాశయాల్లో కలియదిరుగుతున్న నీటి కుక్కలు వీక్షకులకు కనువిందు చేస్తున్నాయి. గురువారం ఉదయం విజపి శివాలయం పుష్కర ఘాట్ వద్ద దర్శనమిచ్చాయి. కనుమరుగైపోతున్న జాతుల్లో నీటికుక్కలు కూడా ఒకటి అటు భూమి మీద ఇటు నీటిలో ఉండగలిగే ఉభయ చరాల్లో నీటికుక్కలు కూడా ఒకటి. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో నీటికుక్కల ఉనికిని అటవీశాఖ అదికారులు గుర్తించారు. ఇటీవలే తాజాగా నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీటి కుక్కలు దర్శనమిచ్చాయి. చేపల్ని ఆహారంగా తీసుకొని నీటికుక్కలు జీవనం సాగిస్తుంటాయి. రెండేళ్ళ క్రితం ఒకసారి సాగర్ జలాల్లో నీటికుక్కలను గుర్తిం చారు. అయితే ఆ తరువాత కాలంలో అవి కనపించకుండా పోయాయి. తాజాగా సాగర్ జలాల్లో గతంలో కంటే ఎక్కువ సంఖ్యలోనే నీటి కుక్కలు జీవనం సాగిస్తున్నట్లు గుర్తించారు. దీంతో వీటి సంతతి పెరుగుతున్నట్లు స్పష్టమౌతుంది. అంతరించి పోతున్న అరుదైన జాతికావటంతో వీటిని సంరక్షించాలని పర్యాటకులు జంతుప్రేమికులు కోరుతున్నారు.



# విజయానికి అవసరమైన వ్యూహాలు ఎంచుకోవాలి

### -ఆత్మవిశ్వసమే కొండంత ధైర్యం

నడిగూడెం, ఫిబ్రవరి22,ప్రభాతవార్త :

వార్షిక పరీక్షలు వస్తున్నాయంటే విద్యార్థుల్లో ఒత్తిడి పెరుగుతుంది. భయాందోళన మొదలవుతుంది. సంవత్సర కాలం పాటు చదువుకున్న చదువుకు శార్ధకత చేకూరాలంటే మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలి. ఎక్కువ మార్కులు పొందేందుకు, ర్యాంకులు సాధించేందుకు విద్యార్థులు తహతహ లాడుతుంటారు. ఈ క్రమంలోనే వత్తిడికి గురవుతుంటారు. విద్యార్థులు పరీక్షల్లో విజయం సాధించాలంటే అవసరమైన వ్యూహాలను ఎంచుకోవాలని విద్యావేత్త ఎం.ఎస్.విద్యాసంస్థల సీఈవో సేకు శ్రీనివాసరావు అన్నారు. విద్యార్థులకు ఆత్మవిశ్వాసమే కొండంత ధైర్యాన్ని ఇస్తుందని అన్నారు. ఈ నెల 28 నుండి ఇంటర్‌మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నందున విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా, ఆందోళన చెందకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరు కావాలని అన్నారు. సానుకూలమైన మనస్థాత్వాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. దేనిని సాదించాలని అనుకుంటున్నారో అందుకు అనుగుణంగా ముందుకు సాగాలన్నారు. ప్రతి రోజు విద్యార్థులు తమకు తామే ప్రేరేపించుకోవాలని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఎదురుచూడాలని అన్నారు. సానుకూలమైన



మనస్థత్వంతో పనిచేసి అందరికి ఆదర్శంగా నిలవాలన్నారు. తనను తాను సందేహించడం, నిందించుకోవడం, కోరికలకు బానిస అవ్వడం, మానుకోవాలని అన్నారు. చేయాల్సిన పనిని వాయిదా వేయడం మానుకోవాలన్నారు. తెలియని విషయాలను తెలుసుకోవాలని, నేర్చుకోని పాఠ్యాంశాలను ఉపాధ్యా యుల ద్వారా నేర్చుకోవాలనే కోరికతో ముందుకు సాగాలన్నారు. జీవితంలో అనుకున్నది పోరాటం ద్వారానే సాధించాలన్నారు. పిల్లల చదువుల విషయంలో తల్లిదండ్రులు, ఒత్తిడికి గురి చేయవద్దని అన్నారు. ఐఐటీ, నీట్, తదితర చదువులు గొప్పవని, సీట్లు సాధించకపోతే పిల్లలను తల్లిదండ్రులు నిరాశకు గురి చేయవద్దని అన్నారు. ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై మంచి ఫలితాలు సాధించాలని శ్రీనివాసరావు కోరారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఆందోళనలకు గురికాకుండా ప్రశాంతతో ఉండి పరీక్షలకు హాజరై మంచి మార్కులు సాధించాలని ఆయన అభిప్రాయపడ్డారు.

## తెగుళ్ళ నివారణకు చర్యలు తీసుకోవాలి

నడిగూడెం, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :

వరిపంటలు ఆశించే వివిధ రకాల తెగుళ్ళకు నివారణ చర్యలు చేపట్టాలని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సామాజిక కార్యకర్త ఎం.గోపి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో గురువారం క్షేత్రపర్యటన నిర్వహించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. వరి పంటలు ఆశించే వివిధ రకాల తెగుళ్ల నివారణకు ఉపయోగించాల్సిన మందులను వివరించారు. మంచుతో కూడిన చల్లని వాతావరణం నెలకొనడంతో వరిపైర్లకు తెగుళ్ళు సోకుతున్నాయని అన్నారు. అగ్గితెగులు, బ్యాక్టిరియా, పాముపొడ తెగులు ఆశిస్తున్నందున నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. తెగుళ్ళ నివారణకు పశువుల పేడ, మూత్రం, ద్రావణం తయారుచేసుకోవాలన్నారు. ఏ మోతాదులో ద్రావణం తయారు చేసుకోవాలో వివరించారు. ద్రావణాన్ని పిచికారి చేస్తే రెక్కల



పురుగులు పంటపై వాసనకు గుడ్లు పెట్టేందుకు ఇష్టపడవని అన్నారు. తెగుళ్ళు ఒక మొక్క నుండి మరొక మొక్కకు వ్యాపించకుండా ఉండేందుకు ఉపయోగించాల్సిన ఎరువులను తగిన మోతాదులో వాడాలన్నారు. ద్రావణం పంటకు కావాల్సిన పలు రకాల పోషకాలను అందిస్తుందని మొక్కలు ఆరోగ్యవంతంగా పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.


## ప్రైవేట్ పాఠశాలలో దారుణం

కోదాడ రూరల్,ప్రభాతవార్త:

బుధవారం పట్టణంలోని గుడిబండ రోడ్డులో గల ప్రైవేట్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిపై ఉపాధ్యాయుడు అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. భయపడ్డ విద్యార్థిని ఇంటికి వెళ్లి ఈ విషయం తమ తల్లిదండ్రులకు చెప్పుకునే లోపుగానే మధ్యవర్తిగా తమ పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయురాలు ఇంటికి వెళ్లగా విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఆమెను దుర్భాషలాడి అనంతరం స్కూల్ వద్దకు తమ బంధువులతో వెళ్లి సదరు ఉపాధ్యాయుడిపై దాడి చేసినట్లు సమాచారం. దీనిలో కొంతమంది వ్యక్తులు మధ్యవర్తులుగా ఉండి గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారం చక్కబెట్టినట్లు తెలుస్తుంది. ఇంత జరిగిన విషయం తమ దృష్టికి రాలేదని అధికారులు చెప్పడం విడ్డూరం. విద్యా బుద్ధులు నేర్పించవలసిన గురువులు పసిపిల్లలపై ఇలాంటి అకృత్యాలకు పాల్పడడం హేయమైన చర్యగా భావించి సంబంధిత అధికారులు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ఎంఈఓని సంప్రదించగా తమ దృష్టికి ఇంకా విషయం తెలియదని విషయం తెలిసిన వెంటనే ఉపాధ్యాయుడుపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పీహెచ్‌సీ ఆకస్మికంగా సందర్శించిన పలువురు అధికారులు

మునగాల ప్రభాతవార్త:



గురువారం మునగాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేసి పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో, దీన్ దయాల్, తహసిల్దార్ వి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడకు రానున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి



**కోదాడ రూరల్,ప్రభాతవార్త:** కోదాడ కోర్టు నూతన బిల్డింగ్ శంకుస్థాపనకు, సబ్ కోర్ట్, అదనపు జూనియర్ సివిల్ జడ్జీ కోర్టుల ప్రారంభోత్సవానికి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధేతో పాటు నలుగురు హైకోర్టు న్యాయమూర్తులు శనివారం కోదాడకు రానున్నారు. ఈ సందర్భంగా గురువారం కోదాడ బార్ అసోసియేషన్ నాయకులతో కలిసి అదనపు జూనియర్ సివిల్ జడ్జీ భవ్య శంకుస్థాపనకు, కోర్టుల ప్రారంభోత్సవానికి సంబం ధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బార్ అసిసోయేషన్ అధ్యక్షులు దేవబత్తిని, నాగార్జున, ఉపాధ్యక్షులు గాలి శ్రీనివాస్ నాయుడు, సెక్రటరీ శరత్‌బాబు, జాయింట్ సెక్రటరీ సీతారామరాజు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## శోభన్‌బాబును సన్మానించిన సీపీయం నేతలు

**మునగాల ప్రభాతవార్త:** మండల పరిధిలోని తాడువాయి గ్రామానికి చెందిన జిల్లేపల్లి వెంకటయ్య మైసమ్మల కుమారుడు జిల్లేపల్లి శోభన్‌బాబు ఇటీవల వెలువడిన గురుకుల కళాశాల ఫలితాలలో తెలంగాణ రాష్ట్రంలోని రెండో ర్యాంకు సాధించడంతో సిపిఎం పార్టీ తాడువాయి గ్రామ శాఖ ఆధ్వర్యంలో శోభన్‌బాబుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి జిల్లేపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు మాతంగి పుల్లయ్య, కోలిశెట్టి నాగయ్య, మాతంగి విజయ్, కోట(లడ్డు), వెంకన్న, మాతంగి, ఆంజేయులు, జిల్లేపల్లి భాస్కర్, కోట మంగయ్య(జేకే), జిల్లేపల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.






## తిరుపతమ్మ భక్తులు ఇరుముడి

నడిగూడెం, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన నడిగూడెంలో తిరుపతమ్మ భక్తుల ఇరుముడి కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. గత 40 రోజులుగా దీక్షను పాటించిన తిరుపతమ్మ భక్తులు ఇరుముడి కట్టుకుని తిరుపతమ్మ దర్శనానికి బయలుదేరారు. స్థానిక తిరుపతమ్మ ఆలయం వద్ద ఇరుముడి కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా భక్తి శ్రద్ధలతో చేపట్టారు. భక్తుల కుటుంబసభ్యులు బందువులు, స్నేహితులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కఠోర దీక్షలను పాటించి ఇరుముడి కట్టుకుని అమ్మవారి దర్శనానికి వెళ్లారు.

## దోమల నివారణకు ఇంటింటి సర్వే

నడిగూడెం, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :



మండలంలోని రామాపురం గ్రామంలో గురువారం శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. దోమల నివారణకై ఇంటింటి సర్వే చేపట్టారు. వైద్యాధికారి లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ .. దోమలతో కలిగే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటింటి సర్వే నిర్వహించి దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను చూపించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది కళావతి, సురేంద్ర, విజయ్, కృష్ణమూర్తి, మంజుల, శైలజ, శ్రీదేవీ, కిరణ్, విజయకుమారి, రాధ, గీత, రమాదేవి, పద్మ, మంగ, తదితరులు పాల్గొన్నారు.

## పల్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

-డాక్టర్ లక్ష్మీ ప్రసన్న



**అనంతగిరి ప్రభాతవార్త:** 2024 మార్చి 3న జరిగే పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణపై ఆరోగ్య కార్యకర్తలకు, అంగన్వాడీ టీచర్లకు, ఆశా కార్యకర్తకలు అవగాహన కార్యక్రమం గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం త్రిపురవరంలో జరిగింది. ఈ సందర్భంగా త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ.. మార్చి 3న 26 పల్స్ పోలియో బూతులలో పోలియో చుక్కలు వేస్తారని, 4, 5వ తేదీలలో ఇంటింటి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఆరోజు పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులు ప్రతి ఒక్కరూ కూడా పోలియో చుక్కలు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంఓల పల్లె దవాఖాన వైద్యాధికారులు హరినాథ్, ప్రాథమికక ఆరోగ్య కేంద్ర ఆరోగ్య విస్తరణ అధికారి సురేందర్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# పంజాబ్ రైతులపై హర్యానా పోలీసుల ఫాసిస్ట్ హంతక దాడిని నిరసిస్తూ దిష్టిబొమ్మ దగ్ధం

**నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఈనెల 21 సాయంత్రం 7 గంటల సమయంలో హర్యానా, పంజాబ్ సరిహద్దుల్లో హర్యానాకు చెందిన పోలీసులు ఫాసిస్టు హంతక స్వభావంతో అత్యంత కర్కశంగా నిర్వహించిన కాల్పుల్లో పంజాబ్ రాష్ట్రానికి చెందిన బటిండా జిల్లాలోని బాలన్ గ్రామానికి చెందిన 24 సంవత్సరాల యువకుడు శుభకరణ్ సింగ్ మరణించాడు. ఈ నరహంతకు దాడిని ఖండిస్తూ ఏఐకెఎంఎస్ ఎస్‌కెఎం ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని గురువారం సుభాష్ విగ్రహం వద్ద ఫాసిస్ట్ హర్యాన ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ యం న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఇందూరు సాగర్, ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు బీరెడ్డి సత్తిరెడ్డి మాట్లాడుతూ బరితెగించి కాల్పునకు తెగబడిన సంబంధిత హర్యానా పోలీసులను వెంటనే హత్యా నేరం కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కాల్పుల సంఘటనపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జీతో సమగ్ర విచారణ జరిపించాలని కూడా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లాప్రధాన కార్యదర్శి బొమ్మిడి నగేష్, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వి.చారి రైతు కూలీ సంఘం, ఐఎఫ్‌టియు నాయకులు అక్కినపల్లి అంజి, బోగరాజు రమేష్, జంజరాల క్రాంతికుమార్, బేజికంటే శంకర్, బొమ్మపాల అశోక్, లింగంపల్లి యాదగిరి, గాదగోని లింగయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా శ్రీ కనకదుర్గ దేవస్థానం ద్వితీయ వార్షికోత్సవం



**నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** నల్లగొండ పట్టణంలోని పానగల్లు శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మి కనకదుర్గ దేవస్థానం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా గురువారం అమ్మవార్లకు బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి కనకదుర్గ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంఖ్య సంతోషాలతో జీవించాలని వేడుకున్నట్లు తెలిపారు. ఆలయ పురోహితులు శాంతి కళ్యాణ మహోత్సవం వడి బియ్యం పూర్ణాహుతి, గణపతి విగ్రహ ఏర్పాటు అనంతరం తీర్థ ప్రసాదాలు వితరణ, గావించారు. బోనాల సందర్భంగా మహిళలు బోనాలతో అమ్మవాళ్ళకు, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఆలయ కమిటి చైర్మన్ ఓరిగంటి శ్రీను, కమిటి సభ్యులు శాగంటి లింగయ్య, విజయలక్ష్మి, శాగంటి సహదేవ్ సునీత, శేషు కుమార్, యాదగిరి హరికృష్ణ, ప్రేమ్‌కుమార్, కట్ట సతీష్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పల్‌రెడ్డివెంకట్‌రెడ్డి, కొమ్మనబోయిన జానయ్య, గజ్జి సురేష్, ఒర్సు రమేష్, తెలుసూరి శివ, జంపాల శంకర్, చాగంటి హరికృష్ణ, శశిధర్, ఆలయ ధర్మకర్త చాగంటి లింగయ్య, ఆలయ కమిటి సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసిన జైళ్ళశాఖ డిజి డా. సౌమ్యమిశ్రా

**నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్ర సచివాలయంలో గురువారం రాష్ట్ర రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని రాష్ట్ర జైలుశాఖ డిజి డాక్టర్ సౌమ్య మిశ్రా మర్యాదపూర్వకంగా కలిశారు. నల్లగొండ పట్టణంలోని మన్యంచెల్కలో ఏర్పాటు చేయనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జైళ్ళశాఖకు చెందిన స్థలాన్ని ఇవ్వాలని రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన విజ్ఞప్తికి జైళ్ళశాఖ అంగీకారం తెలిపిందన్నారు. రాష్ట్ర జైళ్ళ శాఖ డిజి డా. సౌమ్య మిశ్రా మాట్లాడుతూ నల్లగొండ మాన్యంచెల్కలో ఏర్పాటు చేయనున్న పిహెచ్‌సి సెంటర్‌కు కావాల్సిన స్థలానికి సంబంధించిన అంశాలపై మంత్రితో చర్చించినట్లు తెలిపారు. నల్లగొండ జిల్లా కలెక్టర్‌తో సమావేశం ఏర్పాటు చేసి జైలశాఖకు చెందిన స్థలాన్ని ప్రభుత్వానికి అందజేస్తామని మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో జైళ్ళశాఖ డిఐజి డా. శ్రీనివాస్ పాల్గొన్నారు.



# కానిస్టేబుల్ భార్య ఆత్మహత్య

**దేవరకొండ,22 ఫిబ్రవరి,ప్రభాతవార్త:** నేరేడుగొమ్ము పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న కానిస్టేబుల్ భార్య అలుగుబెల్లి శ్రావణి (26) కుటుంబ కలహాలతో సూపర్‌వాస్మోల్ 33 తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన దేవరకొండ పోలీస్ క్వార్టర్స్‌లో చోటు చేసుకుంది.దేవరకొండ సిఐ నరసింహులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుర్రంపోడు మండలం మొండికాని గూడెం గ్రామానికి చెందిన అలుగుబెల్లి రఘుమారెడ్డి నేరేడుగొమ్ము పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేసూనత భార్య శ్రావణి,కుమారుడితో కలిసి దేవరకొండ పట్టణంలో పోలీస్ క్వార్టర్స్‌లో నివసిస్తున్నాడు. కాగా గత కొన్ని రోజులుగా ఆర్థిక విషయంలో కుటుంబ కలహాలు ఏర్పడి తరచూ భార్యా భర్తల మధ్య గొడవలు జరగడంతో భార్య శ్రావణి మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో మంగళవారం రాత్రి సూపర్‌వాస్మోల్ 33 తాగి ఆత్మహ్యాత్య చేసుకున్నట్లు సిఐ తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.



# సిఈఓ విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ఓ సన్మానం

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ ఎన్ఎస్ఎస్ఓ అండతో ఎటువంటి ఆధారం లేకుండా జీవనం సాగిస్తున్న పలువురు విద్యార్థులకు చదువు పరంగా చేయూతనందించిన విద్యార్థులు ఇటీవలి ప్రకటించిన జెఈఈ , ఐఐటిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్న సందర్భంగా గురువారం బాట సింగారంలోని మహాత్మా జ్యోతి రావు పూలే రెజిడెన్షియల్ కాలేజీ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ సంస్థ అధ్యక్షుడు టిజి లింగం గౌడ్ ప్రముఖ గాయకులు నటులు రామ్ రాథోడ్‌లు వారికి పూలే జాతీయ సేవా పురస్కారాలను, వెండి నాణేలను అందించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వీరభద్రం, ఎస్ఓఈ పి.వెంకటేశ్వర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ఓ సభ్యులు కె.వెంకట్ రావులతో పాటు కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ వార్త

# న్యూస్ స్కూల్‌లో ఘనంగా అంతర్జాతీయ కవలల దినోత్సవ వేడుకలు

**నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**



నల్లగొండ పట్టణంలోని యాటకన్నారెడ్డి కాలనీలోని న్యూస్ స్కూల్‌లో గురువారం అంతర్జాతీయ కవలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గంట్ల అనంత్‌రెడ్డి కేక్‌కట్ చేసి కవలల విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవలలు రెండు రకాలుగా ఉంటారని, ఇద్దరూ ఒకే విధంగా ఇద్దరు వేరు వేరుగా ఉంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల అడ్మినిస్ట్రేటర్ గంట్ల పద్మ, ప్రిన్సిపల్ అలుగుబెల్లి తిరుమల్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ అలుగుబెల్లి స్పందన, పర్వతరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, లక్ష్మణ్, ఫాతిమా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టిఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షులు నాగిళ్ళ మురళిని కలిసిన పరంగి సురేష్

**నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**



నల్లగొండ జిల్లా నూతన టిఎన్‌జీవోస్ అధ్యక్షునిగా ఎన్నికైన నాగిళ్ళ మురళిని గురువారం తెలంగాణ మాదిగ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ యువజన నాయకులు పరంగి సురేష్ డిసిఎంఎస్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల సాధనకై నూతనంగా జిల్లా అధ్యక్షులు ఎన్నికైన మురళి ఉద్యోగుల సమస్యల సాధనకు ముందుండి పోరాడాలని కోరారు. ప్రభుత్వం నుండి అందాల్సిన అన్ని రకాల అంశాలపై దృష్టి సారించి, సాధించడంతోపాటు ఉద్యోగుల భద్రత సంక్షేమం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఆయన వెంట జిల్లా నాయకులు ముదిగొండ్ల అశోక్ ఉన్నారు.

# పదవ తరగతి ఇంటర్నల్ మార్కుల పరిశీలన

**పెద్దవూర, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** పెద్దవూర మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దవూర, కేజీబీవీ, ఆశ్రమ పాఠశాల, టీటీడబ్ల్యూఆర్ బాలుర గురుకుల పాఠశాలలో తిరుమలగిరిసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల ప్రధానోధ్యాయులు, మండల నోడల్ అధికారి కొనమంచిలి శ్రీనివాస్ చారి ఉపాధ్యాయ బృందంచే గురువారం ఇంటర్నల్ మార్కులలో భాగంగా విద్యార్థులు ప్రాజెక్టు పని, సమకాలిన సమస్యలు, ఫెయిర్ నోట్స్, స్లిప్ టెస్టుల మార్కులను పరిశీలించారు. వీరి వెంట ఇంటర్నల్ మార్కుల సబెక్టు ఎక్స్‌ఫర్ట్ బృందం నోవా, పి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.






# ఇండ్ల మధ్యలో విద్యుత్ స్తంభం

### ...పట్టించుకోని అధికారులు

**చండూరు,22ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటిలోని ఒకటవ వార్డులో ఇండ్ల మధ్య విద్యుత్ స్తంభం ఉండి అక్కడ నివాసం ఉండే ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తుంది. కనీసం ఇంటిముందుకు ఆటోలో రావడానికి.పోవడానికి వీలు లేకుండా ఉంది.ఇండ్ల మధ్యలో స్తంభం ఉండంతో వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాల్సి వస్తుంది. ఆదమరిస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉంది.చిన్నపిల్లలు పరిగెత్తుతూ ,ఆటలాడుతూ విద్యుత్ స్తంభాన్నికి తగిలి గాయాలు పాలవుతున్నారు. అంతేకాకుండా విద్యుత్ ప్రమాదాలు జరుగుతాయేమోనని ఈ ప్రాంత ప్రజలు ఆంధోళన చెందుతున్నారు.ప్రతి నిముషం భయంతో ,అతి జాగ్రత్త తో వ్యవహరించాల్సి వస్తోందని అంటున్నారు.తక్షణమే విద్యుత్ అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఇండ్ల మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని



తొలగించాలని కోరుతున్నారు.ఇప్పటికే పలుమార్లు ప్రజా ప్రతినిధులకు, సంబందిత అధికారులకు తెలిపినట్లు, అయినప్పటికి పట్టించుకోలేదని వారు వాపోయారు. అధికారలు స్పందించి ప్రమాదం జరుగకముందే విద్యుత్ స్తంభాన్ని అక్కడినుండి తొలగించాలని వారు కోరుతున్నారు.

# సిఆర్‌పిల పాత్ర కీలకమైనది

### ...డిఈవో భిక్షపతి

**మునుగోడు,22ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



విద్యాశాఖ అమలు చేసే ప్రతి కార్యక్రమంలో సిఆర్‌పిల పాత్ర చాలా కీలకమని జిల్లా విద్యాశాఖ అధికారి బి.భిక్షపతి అన్నారు.గురువారం క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ తెలంగాణ రాష్ట్ర డైరీని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ అమలు చేసే బడిబాట,పిల్లలను బడిలో చేర్చడం,పుస్తకాల పంపిణి,భోజన అమలు,కాంప్లెక్స్ సమావేశాల నిర్వహణ వంటి తదితర కార్యక్రమాలలో సిఆర్‌పిల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి రామచంద్రనాయక్, సిఆర్పిఏ టిఎస్ రాష్ట్ర కోశాధికారి కంచర్ల మహేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుమొలుగూరి కృష్ణ,చందపాక నాగరాజు, కోశాధికారి బొమ్మరగోని సైదులు,గౌరవాధ్యక్షులు కునుకుంట్ల కొండయ్య,మాజి అధ్యక్షులు యర్రమల్ల నాగయ్య,సలహాదారులు అంబర్ల సత్యనారాయణ,పి.నర్స య్య,వెంకటకృష్ణ,ఉపాధ్యక్షులు వేముల నాగయన, శ్రీనివాస్,స్వామి, గోవింద్,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# బెల్టుషాపుల నిర్మూలన కమిటీలు

**చండూరురూరల్,22ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశానుసారం గురువారం చండూరులో తాస్కానిగూడెం,బొడంగిపర్తి గ్రామాలలో మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు శుజా ఉద్దిన్ , మాజి సర్పంచ్ అబ్బనబోయిన లింగయ్యల ఆధ్వర్యంలో బెల్టు షాపుల నిర్మూలన కమిటిలను ఏర్పాటు చేశారు. ఇందులో 10మంది మహిళలు,10మంది పురుషులు ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బెల్టు షాపుల వల్ల జరిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బంగారిగడ్డ ఎంపిటిసి పల్లె వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట సత్యం,కొరిమి ఓంకారం,సాపిడి రాములు, తోటకూరి వెంకన్న,పోలు వెంకట్‌రెడ్డి, ఇరిగి రాజు,బొడంగి పర్తి గ్రామశాఖ అధ్యక్షుడు ఇద్దయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**మర్రిగూడ,22 ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్రిగూడలో గురువారం స్వపరిపాలన దినోత్స వం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాద్యాయులు వీరుడు అంజయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఉపాద్యాయులుగా, వివిద అధికారుల పాత్రలో లీనమై బోధనలో సాదకబాదకాలు తెలుసుకొని విద్యలో ముందంజలో ఉండటానికి స్వపరిపాల దినోత్స వం ఉపయోగపడుతుందని అన్నారు. పదవ తరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు ,పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ స్వపరిపాలన దినోత్స వంలో ప్రధానోపాద్యాయులుగా జివి స్టెల్లా, విద్యాశాఖ



మంత్రిగా అజయ్‌కుమార్, డిఇవోగా కీర్తన, విద్యాకమిటి చైర్మన్‌గా వరుణ్; ఎంపిపిగా వెంకటేష్, గ్రామ సర్పంచ్‌గా శివప్రసాద్,ఎంఈవోగా రాజులు వ్యవహరించారు.ఈ సంద ర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహు మతులను అందజేశారు.ఈ కార్య క్రమంలో పాఠశాల ఉద్యాయులు సుందరయ్య, మంజుశ్రీ, శ్రీధర్, సుఖజీవన్‌రెడ్డి, ఏడుకొండలు, వాసు దేవరావు, హైమవతి, కృష్ణారెడ్డి, సలీం,శ్రీలత, సుధారాణి, హేమలత, ఉపేందర్, నాగరాజు, యాదయ్య, సులేమాన్, శ్రీనయ్య, వెంకటేశ్వర్లు, శోభారాణి,తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక సయ్యద్ హజ్రత్ అబ్బాస్ దర్గా

### .....రవీంద్రకుమార్



**చింతపల్లి,22ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

మత సామరస్యానికి ప్రతీక సయ్యద్ హజ్రత్ అబ్బాస్ దర్గా అని దేవరకొండ మాజి శాసన సభ్యుడు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం చింతపల్లి మండలం పికె మల్లేపల్లిలోని సయ్యద్ హజ్రత్ అబ్బాస్ దర్గాలో రవీంద్రకుమార్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం మాజి ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను దర్గా కమిటి సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ ఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి,మార్కెట్ కమిటి మాజి వైస్ చైర్మన్ గోపిడి కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్‌రావు, కుంభం శ్రీశైలం గౌడ్,దండేకార్ ప్రసాద్,ఈరటి మల్లేష్,అక్రమ్ యాదవ్,రమావత్ కొండల్,ఆరేకంటి మురళి,తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్

### ...ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

### ..బంజారా భవన్‌లో అధికారికంగా ఘనంగా సంత్‌సేవాలాల్ జయంతి

**దేవరకొండ,22 ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

బంజారాల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం ప్రతి ఒక్కరికీ స్పూర్తిదాయకం అని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం సంత్ సేవాలాల్ 285వ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పట్టణంలోని బంజారా భవన్‌లో అధికారికంగా నిర్వహించిన జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సేవాలాల్ గిరిజనులను ఐక్యంగా ఉంచేందుకు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. సంత్ సేవాలాల్ ఆశయాలు,ఆదర్శాలు ముందుకు తీసుకుపోవాలని అన్నారు. ఆయన సేవలను ప్రభుత్వం గుర్తించి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించిందని, గిరిజన అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.ఆప్షనల్ హాలిడేగా ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయం అన్నారు. అంతకుముందు పట్టణంలో స్థానిక బస్టాండ్ నుండి కోదాడ జడ్చర్ల జాతీయ రహదానిపై గిరిజనులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో గిరిజన ఉద్యోగులు, గిరిజన పెద్దలు,యువకులు, మహిళలు గిరిజన సాంప్రదాయ దుస్తులు ధరించి, వారి సాంప్రదాయ నృత్యాలు చేస్తూ పెద్ద సంఖ్యలో బంజారా భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ



కార్యక్రమంలో ఆర్డీవో శ్రీరాములు, డిటిడబ్ల్యూఓ రాజ్‌కుమార్, మున్సి పల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, ఎంపిపి నల్లగాసు జాన్ యాదవ్,బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ నాయక్, ప్రధాన కార్యదర్శి బిక్కునాయక్, నియోజకవర్గ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, వివిద మండలాల అధ్యక్షులు పాండు నాయక్,పాప నాయక్,లక్పతి నాయక్, బొద్యనాయక్, కొండ నాయక్, దస్రునాయక్, పట్టణ అధ్యక్షుడు దేవేందర్ నాయక్, జడ్పీటిసిలు పార్వతి బుజ్జి, ఎంపిటిసి కొర్ర గౌతమి, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్ర రాంసింగ్ నాయక్, నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాద్యాయులైన వేళ..

**మర్రిగూడ,22ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

మర్రిగూడ మండలంలోని శివన్నగూడలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యాశాఖ మంత్రిగా సంధ్య, కలెక్టర్‌గా మనీషా, డిఈవోగా పూజ, ఎంపిడివోగా రాంచరణ్,ఎంఆర్‌వోగా శివాని,ఎంఈవోగా నాగరాజు, హెచ్‌ఎంగా అనుష్కలు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాలు లింగయ్య, ఉపాద్యాయులు అనురాధ,సైదిరెడ్డి, రవీందర్, రామకృష్ణ, కోమల్, పార్వతి, రమేష్, శమిబాబు, రవి, సత్తయ్య పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొందాలి: మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు శ్రీన రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొందాలి అని బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి పట్టణంలో రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ తొలి వార్షికోత్స వ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుంభం శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు రమావత్ తులసిరాం, రమావత్ దీప్లా, నేనావత్ భద్రు, రమేష్, బొడ్డుపల్లి కృష్ణ, జవహార్‌లాల్, ఆలయ వ్యవస్థాపకలు సాల్వది ధనిష్ట -సుశీల తదితరులు పాల్గొన్నారు.

# మూడోసారి బిజెపిని గెలిపించాలి

**చిట్యాల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**

త్వరలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి పార్టీని మూడోసారి గెలిపించి కేంద్రంలో అధికారంలోకి తీసుకురావాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి ప్రజలను కోరారు. నల్లగొండ జిల్లా చిట్యాలలో విజయ సంకల్ప యాత్రలో భాగంగా మాట్లాడుతూ త్వరలో జరుగనున్న లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోని పదిహేడు స్థానాలలో బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నాయకత్వం లో కేంద్ర ప్రభుత్వం గత పదేళ్ళ కాలంలో అన్ని రంగాల్లో దేశాన్ని ముందంజలో నిలిపాడన్నారు. భువనగిరి ఎంపి బూర నర్సయ్యగౌడ్ మాట్లా డుతూ మోదీని గెలిపించేందుకుగాను ప్రజలంతా సిద్దంగా ఉన్నారని పేర్కొన్నారు. గత పదేళ్ళ కాలంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి, కార్యక్రమాలను బిజెపి నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని ఆయన కోరారు. రాబోయే నలభైఐదు రోజులు బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు శక్తి వంచన లేకుండా పనిచేస్తే పార్టీ




ఎంపి అభ్యర్థులు విజయం సాధిస్తారని మరోమారు బిజెపి కేంద్రంలో అధికారం లోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు గొంగిడి మనోహర్‌రెడ్డి, గుజ్జల ప్రేమేందర్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి పాల్గొన్నారు.

# కోర్టు తీర్పును గౌరవించాలి

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**



నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని కూరగాయల అంగడి స్థలం విషయంలో కోర్టు తీర్పుకు లోబడి గ్రామపంచాయితీ అధికారులు వెంటనే ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట రమణారెడ్డి పేర్కొన్నారు.గురువారం నకిరేకల్ నియోజకవర్గంలో విజయ సంకల్ప యాత్రలో భాగంగా నార్కట్‌పల్లికి చేరుకున్న ఆయనకు నార్కట్ పల్లి పరిరక్షణ సమితి సభ్యులు కూరగాయల అంగడి స్థలం విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్థులను పరిరక్షించడంలో పాలకులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామస్తుల కోసం ప్రభుత్వ ఆస్తి గురించి పోరాడు తున్న వారికి మతం రంగు పులమడం కమ్యూనల్ కేసులు పెట్టి బెదిరించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు.సమస్యకు న్యాయపరమైన పరిష్కారం అభించేవరకు పూర్తి సహకారం అందిస్తామని , అవసరమైతే మరోసారి వచ్చి కలెక్టర్, ఎస్పీ దృష్టికి తీసుకువెళ్ళి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.కార్యక్రమంలో బూర నర్సయ్యగౌడ్, కేంద్ర మాజి మంత్రి రాజయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొంగిడి మనోహర్ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, మైలా నర్సింహ్మా, కొరివి శంకర్, బిజువైఎం నియోజకవర్గ కన్వీనర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, మునుకుంట్ల గణేష్, పాల్వాయి భాస్కర్ రావు, పానుగుల్ల శివ, పాలకూరి రమేశ్, పారర్థసారధి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# తాడిచెట్టు మీద నుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు

**కేతేపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**



తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. కేతేపల్లి మండల పరిధిలోని కొర్లపహాడ్ గ్రామంలో గురువారం ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం మాదగోని శ్రీనివాస్ (32) అనే గీత కార్మికుడు తన వృత్తిలో భాగంగా గురువారం ఉదయం కల్లు తీయడానికి చెట్టు ఎక్కి దిగుతున్న సమయంలో ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి కిందపడడంతో శ్రీనివాస్‌కి తీవ్రగాయాలయ్యాయి.

# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**కేతేపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**



కేతేపల్లి మండలం భీమారం గ్రామంలో బెంజరావు సంతోష్ అనే వ్యక్తి మూసీ నది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను ఎస్ఐ మరియు సిబ్బంది కలిసి పట్టుకున్నారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# గ్రామీణ జీవన విధానాల అధ్యయనానికి మంచి అవకాశం

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

ఎన్ఎస్ఎస్ శిబిరాల ద్వారా గ్రామీణ జీవన విధానాలను స్థితిగతులను అధ్యయనం చేయడానికి చక్కని అవకాశం లభిస్తుందని ఎంజియు ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి అన్నారు.గురువారం చెర్వుగట్టులో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ యునిట్ 1 శీతాకాల శిబిరం ముగింపులో ఆయన ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ చైర్మన్ కె.అరుణ ప్రియతో కలిసి ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు.చెర్వుగట్టు ప్రాధమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఇప్పటికే అనేక కార్యక్రమాలను చేపట్టగా వీటి వల్ల భావి పౌరులపై బలమైన ప్రభావం చూపుతుందని అన్నారు.పాఠశాల విద్యార్ధుల్లో అనంతమైనశక్తి సామర్థ్యాలు దాగి ఉంటాయని, వాటిని వెలికి తీసి ఉత్సాహపరిచి వారిని కార్యోన్ము ఖులను చేయడం ద్వారా భావి భారత పౌరులను తీర్చిదిద్ద మన్నారు. అనంతరం వాలంటీర్లు తమ అనుభవాలను పంచుకున్నారు.వారం రోజులపాటు సాగిన కార్యక్రమంలో పుణ్యక్షేత్రమైన చెర్వుగట్టు బ్రహ్మోత్స వాల సందర్భంగా అశేషమైన ప్రజల నిర్వహణలో పోలీసులు మరియు ఇతర



సంఘాలతో కలిసి పని చేయడం మరువలేని అనుభవమని తెలిపారు. పాఠశాల విద్యార్ధులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పిఓ ఒగ్గ సైదులు, విద్యార్థినీ విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటరమణారెడ్డికి ఘనస్వాగతం

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**



శాసన సభ ఎన్నికల్లో ఇద్దరు ముఖ్యమంత్రులను మట్టికరిపించి కమల దళాన్ని గెలిపించిన నిఖార్సయిన ప్రజా నాయకుడు ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి విజయ సంకల్ప యాత్రలో భాగంగా నార్కట్‌పల్లికి చేరుకున్న సందర్భంగా కట్టంగూరు మాజి అధ్యక్షుడు ముడుసు భిక్షపతి,నియోజకవర్గ మండల బిజెపి నాయకులు ఆయనకు గజమాలతో ఘనస్వాగతం పలికారు.

# జానీని పరామర్శించిన దైద రవీందర్

**కేతేపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**



కేతేపల్లి మండలానికి చెందిన టిపిసిసి రాష్ట్ర మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి యస్ఎఫ్ జానీ ఇటీవల అనారోగ్యానికి గురై శస్త్రచికిత్స చేయడంతో గురువారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ పరామర్శించారు. వీరితోపాటు కేతేపల్లి గ్రామశాఖ అధ్యక్షులు ముత్తయ్య, కిరణ్, ఆంత్రయ, వెంకటేశ్వర్లు, శ్రీను, యండి యస్ఎఫ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి తిరుపతమ్మ, గోపయ్య స్వాముల కళ్యాణ మహోత్సవంకు ఎంపికి ఆహ్వానం

**కేతేపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**

కేతేపల్లి మండలం భీమారం గ్రామంలో ఈనెల 25,26 తేదీలలో జరిగే శ్రీ లక్ష్మి తిరుపతమ్మ, గోపయ్య స్వాములు కళ్యాణ మహోత్సవమునకు రాజ్యసభ సభ్యులు, సూర్యాపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్‌ని కమిటి సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈకార్యక్రమంలో కేతేపల్లి మాజీ ఎంపిపి బడుగుల శ్రీనివాస్ యాదవ్, దొమ్మాటి శంకరయ్య, గోళ్ళ అనిల్, కుంచం విజయ్, మాదాసు వెంకటేష్, పజ్జూరి శంకర్, రూపని నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



# దుకాణదారులు ట్రేడ్ లైసెన్స్ ఫీజు రెన్యువల్ చేయించుకోవాలి



**హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 22:** హాలియా మున్సిపాలిటీ పరిధిలో గల వ్యాపారస్థులందరూ తమయొక్క వ్యాపారాలకు సంబంధించిన 2023-24 సంవత్సరానికి దుకాణాలకు ట్రేడ్ లైసెన్స్ ఫీజు రెన్యువల్ చేయించుకోవాలని హాలియా మున్సిపాలిటీ కమిషనర్ మహ్మద్ మున్వర్‌అలీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రెన్యువల్ చేయించని యెడల ట్రేడ్ లైసెన్సులపై పెనాల్టీలు పడుతాయన్నారు. అదే విధంగా లైసెన్స్ తీసుకొని వారు కూడా ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించి లైసెన్స్ తీసుకోవాలని పేర్కొన్నారు.

# జనజాతర మేడారం






గద్దెలపై కొలువైన వీరవనితలు
దర్శనానికి పోటెత్తుతున్న భక్తజనం
జనం జనం ప్రభంజనం
నేడు మేడారానికి సీఎం, గవర్నర్ రాక

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** వీరవనితలైన సమ్మక్క సారలమ్మలు వనం నుండి జనంలోకి రావడంతో మేడారం జాతరంతా పులకరించింది. మేడారం గద్దెలపైన కొలువైన వీరవనితలైన తల్లుల దర్శనానికి కోటి మందికి పైగా భక్తజనం రావడంతో మేడారం చుట్టుపక్కల అటవీప్రాంతమంతా జనసంద్రంలా మారింది. ఎక్కడ చూసినా జనం, జనం ప్రభంజనంలా ఇసుకపోస్తే రాలకుండా భక్తులు భారులు తీరడం గత ఏడు కంటే ఈ ఏడు అధికంగా భక్తులు రావడంతో తెలంగాణ ర్త్రాష ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. పోలీసు ఉన్నతాధికారుల ప్రహారాలో ఉన్నతాధికారులు, మంత్రి సీతక్క పర్యవేక్షణలో సొంత వాహనాలతో పాటు కాలినడకన, ఎడ్లబండ్లపై, ఆర్టీసి బస్సులలో జనం కిక్కిరిస్తున్నారు. జిల్లా కేంద్రాల్లోని బస్టాండులు జనంతో కిటకిటలాడుతున్నాయి. భక్తుల ప్రయాణ సౌకర్యార్థం ర్త్రాష ప్రభుత్వం హెలిక్యాప్టర్‌ను సదుపాయాన్ని సైతం కల్పించింది. భక్తులు హెలిక్యాప్టర్లలో సైతం మేడారానికి చేరుకుంటున్నారు.




## రాజాపేట మండలంలో ఘనంగా మినీ మేడారం జాతర

రాజాపేట మండలం మూడు చోట్ల గురువారం సమ్మక్క సారలమ్మ జారతలో భాగంగా సమ్మక్క గద్దె పైకి వచ్చింది. చిన్న మేడారం, చల్లూరు యాదాద్రి మేడారం, లక్ష్మక్కపల్లి గ్రామాలలో ఈ జాతరలు కొనసాగాయి. మొదటిసారి జాతర జరుగుతున్నప్పటికీ రెండు రోజులలో 20వేల మంది భక్తులు చల్లూరు జాతరకు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. చల్లూరు గ్రామ సమీపంలోని తూర్పు ఊర గుట్ట నుండి సుమారు 8వేల మంది పరిసర ॥ గ్రామాల నుండి భక్తులు రాగా కుంకుమ భరిణ రూపంలో అమ్మవారు ఊరేగుతూ గద్దెపైకి వచ్చారు. బోనాలు, పూనకాలు, నృత్యాలు, డప్పు చప్పులతో వేలాది మంది రాగా సమ్మక్క వనం నుండి జనంలోకి వచ్చింది. జై సమ్మక్క తల్లి అంటూ భక్త జనులు అహంకారాలు చేయగా పూజారులు, నిర్వాహకులు పూజలు చేసిన అనంతరం అమ్మవారు గద్దపై కొలువుదీరారు. తల్లి కూతుర్లు రాకతో చల్లూరు యాదాద్రి మేడారం ప్రాంగణం జనసంద్రమైంది.













జనజాతర సందోహం

# అసంఘటిత కార్మికుల హక్కుల కోసం కృషి చేస్తా

## ఐఎన్‌టియుసి జిల్లా అర్గనైజింగ్ కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*

అసంఘటిత కార్మికుల హక్కుల కోసం కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన ఐఎన్‌టియుసి జిల్లా అర్గనైజింగ్ కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్యతో కలిసి మాడ్డులపల్లి మండలం కుక్కడం గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌రెడ్డికి జిల్లా ఐఎన్‌టియుసి అర్గనైజింగ్ కార్యదర్శిగా నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి యరగాని నాగన్నగౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.



అనంతరం అయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నూకపంగ నాగయ్య, విశాఖ ఐఎన్‌టియుసి నాయకులు అల్లుబెల్లి కృష్ణారెడ్డి, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీపి.నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న మేడారంను దర్శించుకున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

*రాజాపేట, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :*

రాజాపేట మండలంలోని చిన్న మేడారం జాతరలోని కొలువైన సమ్మక్క, సారలమ్మ తల్లులను గురువారం ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోత్కుపల్లి నర్సింలు, మాజీ సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరలన శంకర్‌లు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారిని ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు శాలువాతో, పూలమాలలతో సన్మానించారు. అనంతరం ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య భక్తులకు బంగారం ప్రసాదాన్ని పంపిణీ చేశారు.



## చల్లూరు సమ్మక్క సారక్క జాతరలో పాల్గొన్న గొంగిడి సునీత

*రాజాపేట, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :*



రాజాపేట మండలం చల్లూరు గ్రామ పరిధిలో కొనసాగుతున్న సమ్మక్క సారలమ్మ యాదాద్రి మేడారం జాతరలో గురువారం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, పలువురు బీఆర్ఎస్ నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవార్ల గద్దెల వద్ద ప్రత్యేక పూజలు చేయగా నిర్వాహకులు సత్కరించారు.

## వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల

*నాగారం, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :*



నాగారం మండల పరిధిలోని ఫణిగిరి ఎక్స్ రోడ్డు వద్ద యువజన కాంగ్రెస్ నాయకుడు బోడ శ్రీను నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ని గురువారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత స్వయం ఉపాధి వైపు అడుగుల వేయడం అభినందనీయమన్నారు. వాటర్ ప్లాంట్ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోడుసు లింగయ్య, నాతి వీరమల్లు, పాశం యాదవరెడ్డి, బొట్టు సురేష్, సైదులు, రాంరెడ్డి, శేఖర్ రెడ్డి, కన్నెబోయిన వెంకటబిక్షం, బోడ చంద్రయ్య, షేక్ వలీ, నాగు వెంకన్న, వల్లాల భానుప్రకాష్, మంగదుడ్ల దశరథ, షేక్.అక్బర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## బకాయి బిల్లుల చెల్లింపు కోసం హైదరాబాద్ నిరసనకు వెళ్లిన రాజాపేట సర్పంచులు

*రాజాపేట, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :*



గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ నిధులు వెంటనే మంజూరు చేయాలని కోరుతూ గురువారం రాజాపేట మండలం సర్పంచులు హైదరాబాదులో జరిగే నిరసనకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గుంటి మధుసూదన్ రెడ్డి, ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, మెండు వెంకట్ రెడ్డి, పంబ కరుణాకర్, ఇంజలక్ష్మి, లక్ష్మణ్, మూడవత్ దేవి రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చల్లూరు సమ్మక్క సారలమ్మకు పూజలు చేసిన సామాజిక కార్యకర్త

*రాజాపేట, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :*

రాజాపేట మండలం బేగంపేటకు చెందిన సామాజిక కార్యకర్త జెల్ల పరమేష్ గురువారం చల్లూరు గ్రామంలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ వన దేవతల గద్దెల వద్దకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పంచ వీరారెడ్డి, బాలకృష్ణ నగేష్, ఉప్పల వంశీ, గ్రామస్తులు, అభిమానులు పాల్గొన్నారు.






## ఎన్నికల నిర్వహణ కమిటీ ఎన్నిక

*మిర్యాలగూడ,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*



మిర్యాలగూడ విశ్వకర్మ కార్పెంటర్స్ యూనియన్ కార్యవర్గ సమావేశం గురువారం పట్టణంలో నిర్వహించారు. సంఘం కన్వీనర్‌గా మట్టోజు వెంకటాచారితో పాటు కమిటి సభ్యులుగా శిరసనగండ్ల ఈశ్వరాచారి, పెంటపాడు వెంకన్న, చామర్తి వెంకటాచారి, ఫామోజు సోమాచారి, దేవులపల్లి కోటాచారి, సలివోజు వెంకటరమణాచారిలను ఎంపిక చేశారు. ఈనెల 23, 24తేదీల్లో సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక కోసం నామినేషన్ల స్వీకరణ చేపట్టి మార్చి 6న ఎన్నికలు నిర్వహించనున్నట్లు కన్వీనర్ కమిటి ప్రకటించింది.

## తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*



తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన సంఘటన గురువారం మిర్యాలగూడ రూరల్ పరిధిలో జరిగింది. రూరల్ ఎస్ఐ సతీష్‌వర్మ తెలిపిన వివరాల ప్రకా రం..రైల్వేశాఖలో పనిస్తున్న సురపాక దీపక్ రైల్వే క్వార్టర్స్‌లో ఉంటూ బుధవారం రాత్రి విధులకు వెళ్లాడు. విధులు ముగించుకొని ఇంటికి రాగా తలుపులతో పాటు బీరువా తెరిచి ఉంది. దొంగలు బీరువాలో దాచి ఉంచిన 16 గ్రాముల బంగారంతో పాటు కొంత నగదు ఎత్తుకెళ్లినట్లు గుర్తించాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*



అనారోగ్య సమస్యపై అసుపత్రికి వెళితే గుండె డామేజ్ అయినట్లు స్టంట్స్ వేసి డబ్బు దండుకున్న రివర్ అసుపత్రి డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని బాధితుడు మిట్టగనుపుల ప్రవీణ్‌కుమార్ అరోపించారు. గురువారం స్థానిక డిప్యూటీ డిఎంహెచ్ఓ రవికుమార్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ అనారోగ్యంతో రివర్ అసుపత్రికి వెళ్లగా డాక్టర్ సంతప్‌కుమార్, అసుపత్రి డైరెక్టర్ సైదిరెడ్డి, అర్ఎంపి వైద్యుడు మీనయ్యలు తన అరోగ్యం గురించి కుటుంబ సభ్యులకు తప్పుడు సమాచారం ఇచ్చి రెండు లక్షలకు పైగా సొమ్ము దండుకున్నారని పేర్కొన్నారు. వారి ముగ్గురిపై విచారణ జరిపి న్యాయం చేయాలని బాధితుడు కోరారు. వినతిపత్రాన్ని ఇచ్చిన వారిలో ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వస్కుల మట్టయ్య, ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర కోశాధికారి పోతుగంటి కాశీలున్నారు.

## గ్రామాల అభివృద్ధికి మౌళిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

**మోతె,22ఫిబ్రవరి,(ప్రభాతవార్త):**

గ్రామాల అభివృద్ధితోపాటు మౌళిక సదుపాయాల కల్పనే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని విబలాపురం,గోల్ తండా గ్రామాల్లో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ,స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి నిధులనుండి మంజూరు చేసిన సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ



కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు ప్యాడ్‌లు,పెన్నుల పంపిణి

**నూతనకల్,22ఫిబ్రవరి,(ప్రభాతవార్త):**

కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు చల్లా తేజ ఆర్థిక సహకారంతో విద్యార్థులకు ప్యాడ్‌లు,పెన్నులు పంపిణీ చేయడం అభినందనీయం అని కాంగ్రెస్ పార్టీ మండల మండల ఉపాధ్యక్షుడు తోనుకునూరి సైదులుగౌడ్ అన్నారు. గురువారం విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌తోపాటు పరీక్ష ప్యాడ్‌లు,పెన్నులు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు యువజన కాంగ్రెస్ చేస్తున్న సహాయాన్ని స్ఫూర్తిగా తీసుకొని పేద విద్యార్థులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, కుంట్ల చంద్రారెడ్డి, సుదీర్‌రెడ్డి,పేర్ల



గంగరాజు,సూరయ్య,పరుశురాములు,సూడి విజయ్,జగదీష్,దిలీప్,లవన్,దయాకర్,ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడిగా కొరిపెల్లి విక్రమ్ ఏకగ్రీవ ఎన్నిక

**మోతె,22ఫిబ్రవరి,(ప్రభాతవార్త):**



మండల రేషన్ డీలర్ల నూతన అధ్యక్షుడిగా రాఘవపురం గ్రామానికి చెందిన డీలర్ కొరిపెల్లి విక్రమ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండల కేంద్రంలో రేషన్‌డీలర్ల సమావేశంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా గుగులోతు సీతారాములు, కార్యదర్శిగా జెర్రిపోతుల సంధ్యారాణి,ఉప కార్యదర్శిగా జంపాల నరేష్, కోశాధికారిగా కుంట నారాయణరెడ్డి, గౌరవాధ్యక్షులుగా కారంశెట్టి ప్రభాకర్,నవిలే రామకోటయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుత రేషన్ డీలర్ల సమస్యలపై పోరాడుతానన్నారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్‌డీలర్లు,తదితరులు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన పెదనెమిల విద్యార్థులు

**నూతనకల్,22ఫిబ్రవరి,(ప్రభాతవార్త):**

నేషనల్ సైన్స్ డే సందర్భంగా గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్‌టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి కన్సోలేషన్ బహుమతిని పొందిన మండల పరిధిలోని పెదనెమిల జిల్లా పరిషత్ పాఠశాల 9వ తరగతి విద్యార్థి జి.గణేష్,8వ తరగతి విద్యార్థిని జి.జాహ్నవిలను మండల విద్యాధికారి రాములు నాయక్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి ప్రతిభా పోటీలకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేస్తూ విద్యార్థులు పాల్గొనేలా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో



పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శివయ్య, సైన్స్ ఉపాధ్యాయులు కె.హరికృష్ణ,ఉమారాణి, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు,విద్యార్థులుపాల్గొన్నారు.

## విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

### జెడ్పీ సిఈవో అప్పారావు

**మోతె,22ఫిబ్రవరి,(ప్రభాతవార్త):**



ఉద్యోగంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని జెడ్పీ సిఈవో అప్పారావు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ,గ్రామాలలో వేసవిలో తాగు నీటిని సమస్య రాకుండా చూడాలన్నారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి కేంద్రంలో ఫ్యాన్లు,టాయిలెట్లు లేకపోవడంతో పది రోజుల్లో ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.ఎప్పటికప్పుడు మురుగు కాలువలలో చెత్తను తీసి పరిశుభ్రంగా ఉంచాలన్నారు.కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సీతారాం నాయక్,ఎంపిడివో హరిసింగ్ నాయక్,సూపరిండెంట్ వెంకటాచారి, ఏపిఓ నగేష్,టిఎ శ్రీహరి,తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గత మార్కుల పరిశీలన

**త్రిపురారం,22ఫిబ్రవరి,(ప్రభాతవార్త):**



పదవ తరగతి విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించేందుకు అంతర్గత మార్కులు కీలకమని పెద్దదేవులపల్లి జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు రమావత్ రవి నాయక్ అన్నారు. మండలంలోని చెన్నాయిపాలెం జిల్లా పరిషతన ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల అంతర్గత మార్కుల పరిశీలనలో భాగంగా తనిఖీ బృంద సభ్యులతో కలిసి ఫార్మేటివ్ పరీక్షలలో పొందిన మార్కులు,క్షేత్రాధార,వ్రాతపూర్వక పనులతోపాటు విద్యార్థులు చదవడం, రాయడం,ప్రాజెక్టు పని భాగంగా సేకరించి రూపొందించిన తదితర అంశాలలో విద్యార్థుల ప్రతిభ ఆధారంగా మార్కులు వేశారా, లేదా అనే విషయాలను పరిశీలించారు. పదవతరగతి వార్షిక పరీక్షల ఫలితాలలో ప్రభావితం చూపగల అంతర్గత మార్కుల పారదర్శక నమోదు కీలకమన్నారు. ఈ కార్యక్ర మంలో బృంద సభ్యులు శ్రీనివాస్,సింహాద్రి,పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ,సైదయ్య,మక్లా నాయక్, అంజమ్మ, సైదులు,దశరథ నాయక్, శ్రీనివాస్,శ్రీదేవి,లింగయ్య, జ్యోతి,తిరుపతమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఉపాధి గ్రామ సభలు

**త్రిపురారం,22ఫిబ్రవరి,(ప్రభాతవార్త):**



గ్రామీణ ప్రాంతాలలో కూలీల వలసల నివారణతోపాటు వనరుల సృష్టి ప్రధాన అంశంగా పని చేస్తున్న ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనులను జవాబుదారితనంగా,పారదర్శకంగా నిర్వహించేందుకు సామాజిక తనిఖీలు చేపడుతున్నట్లు ఇంచార్జ్ ఎంపిడివో వాసంశెట్టి సత్యప్రభ అన్నారు.గురువారం స్థానికంగా ఎపివో ఎస్.శ్యామలతో కలిసి మాట్లాడుతూ 13వ విడత సామాజిక తనిఖీల్లో భాగంగా 2022 మార్చి నుండి 2023 మార్చి వరకు మండలంలోని 32 గ్రామ పంచాయతీలలో సుమారు 1.60 కోట్ల రూపాయల విలువతో చేపట్టిన 543 పనులను ఎస్ఆర్‌పి రాజు ఆధ్వర్యంలో పదిమంది డిఆర్పీల పర్యవేక్షణలో 17మంది విఎస్ఏలు ఆయా గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పనులను పరిశీలతో పాటు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పని ప్రదేశాల పరిశీలతోపాటు పని కొలతలు,మస్టర్ నిర్వహణ,కూలీల డబ్బుల చెల్లింపు తదితర అంశాలను సామాజిక తనిఖీల్లో పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

## నూతన ఎస్ఐని సన్మానించిన అలుగునూరు నాయకులు

**నూతనకల్,22ఫిబ్రవరి,(ప్రభాతవార్త):**

మండల నూతన ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జూకూరు సైదులును మండల పరిధిలోని అలుగునూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.అనంతరం అభినందనలు తెలియజేశారు. మండల కోశాధికారి బంటు బద్రి,మూడు మోహన్ నాయక్,భీమ్లా నాయక్,శీను, పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష ప్యాడ్‌లు,పెన్నులు పంపిణి

**ఆత్మకూరు,22ఫిబ్రవరి,(ప్రభాతవార్త):**

మండలంలోని కందగట్ల గ్రామానికి చెందిన శిగ మహేష్ తన తండ్రి శిగ వీరయ్యగౌడ్ జ్ఞాపకార్థం స్థానిక జెడ్‌పిహెచ్ఎస్‌లో విద్యార్థులకు అవసరమయ్యే పరీక్ష ప్యాడ్‌లు,పెన్నులను అందజేశారు. గురువారం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతోపాటు,మెరిట్ విద్యార్థులకు 4 వేల రూపాయల విలువగల ప్యాడ్‌లు,పెన్నులు,పెన్సిల్స్ తదితర సామాగ్రిని అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.మురళి,ఉపాధ్యాయుల బృందం ఎం.శేఖర్,లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కనకదుర్గ దేవి ధ్వజస్థంభం కార్యక్రమం

**ఆత్మకూరు(ఎం), ఫిబ్రవరి22, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని కనకదుర్గమ్మ వారి ఆలయ పునర్నిర్మాణ ప్రారంభోత్సవాల్లో భాగంగా శ్రీ పుష్పగిరి పీఠాధిపతి శ్రీ మదభినోద్ధండ విద్యాశంకర భారతి మహాస్వామి ఆధ్వర్యంలో వేద పండితులు కనకదుర్గాదేవి, సంతోషిమాత, కాశీవిశ్వనాధ, ఆంజనేయ, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి వార్ల విగ్రహాలను, ధ్వజస్థంభం, ఆలయగోపురాలు, సింహధ్వార ప్రతిష్టాపన కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. అనంతరం శాంతికళ్యాణోత్సవం జరిపించారు. ఆలయ నిర్మాణ దాత ఏనుగు సురేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు మహాన్న ప్రసాద వితరణ చేశారు. జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, భారాస నాయకుడు సుదగాని హరిశంకర్ గౌడ్, చౌటుప్పల్



ఏసీపీ పి.మధుసూదన్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు వై.కవిత, అఖిలపక్ష నాయకులు ప్రతిష్టాపనోత్సవాల్లో పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ వీఫ్ బీర్ల ఐలయ్య

**యాదగిరిగుట్ట, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :**

యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ దేవనాయకుల మర్రి వద్ద ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తులు ధరించి సేవాలాల్ చిత్రపటం వద్ద సంప్రదాయ పూజ భోగ్ బండర్ కార్యక్రమంలో బీర్ల ఐలయ్య, వారితో పాటు జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే పాల్గొన్నారు. వారు బంజారాల మహిళలతో కలిసి సాదసీదాగా వారితో మాట్లాడుతూ, కలిసిభోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. మల్లాపూర్ దేవానాయకుల మర్రి వద్ద జరిగిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. వచ్చే వేడులకలను ఆలయంలో జరుపుకోవాలని, ఆలయ నిర్మాణం కోసం విరాళంతో పాటు భూమి కేటాయింపుకు కృషి



చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారాలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేణుకా ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత

**రాజాపేట, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :**



యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం(కైలాస పురం)లోని రేణుకా ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకల ఆహ్వాన పత్రిక సిద్దిపేట జిల్లా జగదేవపూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కుకటపు కొండలు గుప్తకు గురువారం వారి స్వగృహంలో రేణుకా ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వచ్చే ఆదివారం కౌలాసపురంలో వెలసిన రేణుకా ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకల కోసం ఆహ్వాన పత్రిక కుకటపు కొండలుకు అందజేయడం జరిగిందని, కుకటపు కొండలు ఆర్యవైశ్య సమాజం మేలు కోసం విశేష కృషి చేస్తూ సమాజ సేవలో తనవంతు పాత్ర పోషిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నరని, వారికి వారి కుటుంబానికి రేణుకా ఎల్లమ్మ తల్లి, ముక్కోటి దేవతల అనుగ్రహం ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జగదేవపూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి జిల్లా కిరణ్‌కుమార్, ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**తుర్కపల్లి, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :**



తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఎన్సీసీ కార్యక్రమంలో ఏడో తరగతి విద్యార్థి జిల్లా స్థాయిలో మెనూ యాక్షన్‌లో ప్రథమ బహుమతి సాధించడంతో విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వరూపారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అయోధ్య రాముని దర్శించుకున్న రాజాపేట మండల వాసులు

**రాజాపేట, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :**



రాజాపేట మండల బృందం అయోధ్య బాల రాముని, మందిరం దర్శించుకుని గురువారం తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 18వ తేదీన రాజాపేట మండలం నుండి బయలుదేరినట్టు చెప్పారు. అవకాశం కలిపించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, యుపి సీఎం యోగి ఆదిత్యనాథ్(బుల్డోజర్ బాబా), భారత ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. అయోధ్యలో రాముని దర్శనం వల్ల తమ జన్మ ధన్యమైందని అన్నారు. బాల రాముని ప్రాణ ప్రతిష్ట జరిగిన నోలరోజులలోపే శ్రీ స్వామివారి దర్శనం కలగడం ఎంతో సంతోషంగా ఉందని, అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

**ఆలేరు, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :**



ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన ఆలేరు వ్యవసాయ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకంటి రవీందర్, తమ్ముడు జూకంటి కుమార్ కూతురు ఇమ్మిడి నరసింహారెడ్డి గార్డెన్‌లో గురువారం జరిగిన వివాహానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, వస్పరి రవి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకంటి శంకర్, జూకంటి రమేష్, ఆడెపు బాలస్వామి, ఎండి.ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

**ఆలేరు, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :**




ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన ఆలేరు వ్యవసాయ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకంటి రవీందర్, తమ్ముడు జూకంటి కుమార్ కూతురు ఇమ్మిడి నరసింహారెడ్డి గార్డెన్‌లో గురువారం జరిగిన వివాహానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, వస్పరి రవి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకంటి శంకర్, జూకంటి రమేష్, ఆడెపు బాలస్వామి, ఎండి.ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోను సన్మానించిన మాజీ సర్పంచ్

**తుర్కపల్లి, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :**

తుర్కపల్లి మండల కేంద్రానికి నూతనంగా ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన పి.ఝాన్సీ లక్ష్మీబాయిని గురువారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మాజీ సర్పంచ్ పడాల వినత శ్రీనివాస్ సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవో మాట్లాడుతూ.. మండలంలోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, మండల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామని అన్నారు. ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.



# రైతు వ్యతిరేక మోడీ ప్రభుతానికి పతనం తప్పదు

## నల్ల కండువాలు ధరించి ఎస్కెఎం నాయకుల నిరసన, రాస్తారోకో

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*

రైతు వ్యతిరేక మోడీ ప్రభుతానికి రాబోయే ఎన్నికలలో పతనం తప్పదని ఎస్కెఎం నాయకులు అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లోని మిర్యాలగూడ క్రాస్ రో డ్డులో ఎస్కెఎం అఖిలపక్ష నాయకులు రాస్తారోకో చేసి నల్ల కండువాలు ధరించి నిరసన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్కెఎం నాయకులు వక్కవంతుల కోటేశ్వరరావు, ఎల్లావుల రాములు, కంబాల శ్రీనివాస్, కొప్పోజు సూర్యనారాయణ, జడ శ్రీనివాస్, శీలం శ్రీనివాస్, గుండు వెంకటేశ్వర్లు, పోటు లక్ష్మయ్యఅన్నారు. గత రెండు రోజులుగా హర్యానా, పంజాబ్ బోర్డర్‌లో ఢిలీ ్ల కేంద్రంగా చేసుకొని శాంతియుతంగా న్యాయమైన హక్కుల కోసం రైతులు ప్రదర్శన చేస్తుండగా వారిపై క్రూరంగా భాష్పవాయువు, రబ్బర్ బుల్లెట్లు ప్రయోగించి పోలీసులు మారణ హోమానికి దిగారని, పోరాటంలో పంజాబ్ రాష్ట్రానికి చెందిన యువ రైతుశుభకరణ్‌సింగ్‌ను పొట్టన పెట్టుకున్నారని విమరి ్శంచారు. దేశానికి అన్నం పెట్టే రైతులకు వ్యతిరేకంగా కార్పోరేట్లకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం తెచ్చిన మూడుచట్టాలు రద్దు చేస్తానని బహిరంగా యావత్ భారతదేశ ప్రజలకు క్షమాపణ చెప్పిన ప్రధానమంత్రి మోడీ ప్రభుత్వం నేటికి అమలు చేయకపోగా వాటిని అడ్డదారిలోకార్పోరేట్ శక్తులకు అనుకూల



నిర్ణయాలు అమలు చేస్తుందని వారు విమర్శించారు. రైతాంగం శాంతియుతంగా పోరాటాలు నిర్వహిస్తుందని వారన్నారు. ఈ చట్టా ల వలన రైతులు వ్యవసాయం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు అపారనష్ట ం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నల్ల చట్టాలను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని ఎడల దేశవ్యాప్త రైతాంగ ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్కెఎం నాయకులు ఎల్లావుల రమేష్, నవీన్,దొంతగాని సత్యనారాయణ, పొనుపాటి వాసుదేవరావు, జడ వెంకన ్న, సుందరి పద్మ, చందర్‌రావు, భిక్షానాయక్, పాశంబోయిన హుస్సేన్, జక్కుల శ్రీవాస్, వెంకన్న, కొట్టు మోహన్‌రావు, కాకి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*

రైతులపై కేంద్ర ప్రభుత ్వం కాల్పులను నిరసిస్తూ నేరేడుచర్ల పట్టణంలో గురువారం సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్య.కా.సం. సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు, నేరేడుచర్ల మండల అధ్యక్షులు కత్తి శ్రీనివాసరెడ్డిలు మాట్లాడుతూ ఖానౌరి సరిహద్దు సమీపంలో జరుగుతున్న శాంతియుత నిరసనలో 24 సంవత్సరాల రైతు శుభకరణ్‌సింగ్ మృతికి ప్రధాని నరేంద్ర మోడీ బాధ్యత వహించాలన్నారు. హర్యానా పోలీసుల రబ్బర్ బుల్లెట్ల కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన శుభకరణ్‌సింగ్ పాటియాలాలోని రాజేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడని విచారం వ్యక ్తం చేశారు. ఇది ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వ హత్యే అన్నారు. ఇప్పటి వరకు ఆందోళన చేస్తున్న వారిలో ఇద్దరు రైతులు గుండెపోటుతో మరణించారని మాది రైతు అనుకూల ప్రభుత్వం అని చెప్పుకుంటున్న నరేంద్ర మోడీ రైతులను హత్య చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్య క్రమంలో మండల సిపిఐ కార ్యదర్శి



యల్లబోయిన సింహాద్రి, వ్య.కా.స. జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత ్యం, మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను, ఏఐటియుసి మండల అధ్యక్షులు ఊదర వెంకన్న, రైతు సంఘం నాయకులు అంబటి భిక్షం, కొమర్రాజు వెంకట్, గుడిపాటి శ్రీహరి, పఠాన్ హుస్సేన్, ఫాతిమాబేగం తదితరులు పాల్గొన్నారు.

# సేవాభావంతో వైద్య సేవలందించాలి

## మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*

సేవాభావంతో వైద్య సేవలందించాలని నేరేడుచర్ల మున్సి పల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ కోరారు. నేరేడుచర్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీగంగోత్రి తల్లి పిల్లల వైద్యశాలను వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డితో కలిసి ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ కార్పోరేట్ స్థాయిలో నేరేడుచర్ల పట్టణంలో వైద్యశాలను ప్రారంభించడం ప్రశంసనీయమన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆస్పత్రిని ఏర్పాటుచేసి వైద్యసేవలు అందించడ ంఅభినందనీయమన్నారు. ఈ కార ్యక్రమంలో జడ్‌పిటిసి రాపోలు నర్స య్య, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి, కౌన్సి లర్ రణపంగ నాగయ్య, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు పాల్వాయి రమేష్, బిజెపి రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలతారెడ్డి, వాసవిక్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గరిణె అరుణ, వనితా క్లబ్



జోన్ చైర్మన్ వీరవల్లి శ్రీలతాకోటేశ్వరరావు, మాజీ జోన్ చైర్మన్ గెల్లి మహాలక్ష్మి, శివాలయ కమిటి చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు, అమరవరపు భరత్, తాళ్ల సురేష్‌రెడ్డి, గంగోత్రి వైద్యశాల డైరెక్టర్ మహేష్,వైద్యులు ఎఫినోసింగ్, లక్ష్మిప్రియ, శంకర్‌రెడ్డి, మాశెట్టి లక్ష్మయ్య, పలు గ్రామాల అనుభవ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సాయినాధుని పల్లకీసేవ ఉత్సవం

*మేళ్లచెరువు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా సాయినాధుని పల్లకీసేవా ఉత్స వం, హారతులు, అభిషేకములు, దత్తాత్రేయసహస్రనామ అర్చనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార ్య క్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సుదర్శనశర్మ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.






# సాగర్ నీటితో చెరువులు నింపి మంచినీటి ఇక్కట్లు తీర్చండి

## క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ అధినేత క్రాంతికుమార్

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*



సాగర్ జలాలతో ఆయకట్టు ప్రాంతాల్లోని చెరవులను నింపి మంచినీటి ఎద్దడి నివారించాలని క్రాంతినికేతన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత సుంకర క్రాం తికువ ార్‌కోరారు. గురువారం స్థానిక విలేక రులతో ఆయన మా ట్లాడారు. ఈ ఏడాది వేసవికాలం ప్రారంభంలోనే ఎండలు మండి పోతున్నాయని, ఈ కారణంగా గ్రామాలలో బోర్లు, బావులు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను అధిగమించేందుకు సాగర్ జలాల విడుదల తప్ప మరోమార్గం లేదన్నారు. స్థానిక శాసనసభ్యులు, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చొరవచూపి గ్రామాలలోని ఊరచెరువుల్లో నీటిని నింపితే నీటి నిల్వలు పెరుగుతాయని రాబోయే రోజుల్లోసమస్యలు పరిష్కారం అవుతాయని లేదంటే త్రాగునీటి ఇబ్బందులు తప్పవని అన్నారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ల ద్వారా అందే నీరు అన్ని వీధులకు అందడం లేదని నల్లాలు, పైపులు అమర్చినా నీరు అందని గృహాలు కూడా చాలా ఉన్నాయని వాటిపై కూడా దృష్టి సారించాలని కోరారు.

# వైభవంగా సాయినాధుని పల్లకీసేవ ఉత్సవం

*మేళ్లచెరువు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా సాయినాధుని పల్లకీసేవా ఉత్స వం, హారతులు, అభిషేకములు, దత్తాత్రేయసహస్రనామ అర్చనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార ్య క్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధ నుంజ యశర్మ, సుదర్శనశర్మ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మేళ్లచెరువులో 23న జిల్లా కలెక్టర్ సారధ్యంలో తిరునాళ్ల జాతర సమావేశం

*మేళ్లచెరువు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం జరిగిన జాతర ఏర్పాట్ల సమావేశంలో కార్యనిర్వహణ అధికారి గుజ్జు ల కొండారెడ్డి మాట్లాడుతూ ఈనెల 23న శుక్రవారం ఉదయం 10గం.కు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు సారధ్యంలో మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల తిరునాళ్ల జాతర ఏర్పాట్ల సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ధర్మకర్తలు, తిరునాళ్ల జాతర కమిటిల స భ్యులు, స్థానిక పరిశ్రమల అధికారులు పాల్గొని తిరునాళ్ల జాతర కార్య క్రమాలకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడికి మాజి మంత్రి దామోదర్‌రెడ్డి పరామర్శ

*ఆత్మకూరు,22ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని నశింపేట గ్రామంలో ఇటీవల కారు అదుపుతప్పి కిరాణం దూసుకెళ్లిన సంఘటనలో షాపు యజమాని,గ్రామశాఖ అధ్యక్షుడు మూల యల్లయ్యకు స్వల్ప గాయాలు అయ్యాయి.మాజి మంత్రి రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి గురువారం యల్లయ్యను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు శిగ శ్రీనివాస్,దంతూరి సోమయ్య,బొడ్డు సైదులు, మూల వెంకటగిరి,కాంపాటి సైదులు,మెంటబోయిన మల్లయ్య,అర్వపల్లి రమేష్, మూల లింగయ్య,తదితరులు ఉన్నారు.

# మూసినీటిని విడుదల చేసి ఎండిన పంటలను కాపాడాలి

*వేములపల్లి, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :*

మూసి ప్రాజెక్టు నీటిని విడుదల చేసి ఆయకట్టు కింద ఎండిపోతున్న వరి పంటలను కాపాడాలని రైతు సంఘం జిల్లా నాయకులు, సిపిఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి కోరారు. గురువారం మండలంలోని మూసి ఆయకట్టు గ్రామాలైన లక్ష్మీదేవిగూడెం, ఆమనగల్లు, రావువారిగూడెం, ఎరకలగుట్ట, ప్రాంతాలలో ఎండిపోయిన వరిపంటలను ఆయన పరిశీలించారు. మూసి ప్రాజెక్టు నీటిని వారబంధి విధానంతో నీటిని విడుదల చేయడంతో ఆయకట్టు చివరి రైతులు సాగుచేసిన వరి పంటలు ఈత దశలో ఎండిపోతున్నాయన్నారు. ప్రభుత్వం వరబంధి కాకుండా నిర్విరామంగా నీటిని విడుదల చేసి చేతికి వచ్చే పంటలను



కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బిక్షమయ్య, వెంకటేశం, రాములు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం

### -నూతన చైర్మన్‌గా రాములు యాదవ్

*వేములపల్లి, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని పిఏసిఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములు గౌడ్‌పై సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. వేములపల్లి పిఏసిఎస్‌లో మొత్తం 13 మంది డైరెక్టర్లకు గాను ఒకరు మృతి చెందాగా మిగిలిన 12 మంది డైరెక్టర్లు గురువారం డిసిఓ కిరణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవిశ్వాస తీర్మానంలో పాల్గొన్నారు. ఉదయం 11 గంటలకు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా 11 మంది సభ్యులు తీర్మాణానికి అనుకూలంగా ఓటు వేయడంతో అవిశ్వాస తీర్మానం నెగ్గింది. అనంతరం మధ్యాహ్నాం పిఏసిఎస్ నూతన చైర్మన్ ఎన్నిక కోసం ఓటింగ్ నిర్వహిచంగా వేములపల్లి మండల కేంద్రానికి చెందిన డైరెక్టర్ జడ రాములు యాదవ్ పేరును మాజీ చైర్మన్ జెర్రిపోతుల రాములు గౌడ్ ప్రతిపదించగా మరో డైరెక్టర్ పిఏసిఎస్వైస్ చైర్మన్ వల్లపు దాసు పద్మ ఆమోదం తెలిపడంతో ఇతర



సభ్యులేవ్వరు పోటీకి రాకపోవడంతో జడ రాములు యాదవ్ ఎన్నిక ఏకగ్రీవం అయింది. ఈ కార్యక్రమంలో డిసిఓ సూపరిండెంట్ విజయ్‌కుమార్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ స్వామి, జూనియర్ అసిస్టెంట్ సుభాన్, సీఈఓ రవీందర్‌రావు, డైరెక్టర్లు చిర్ర సంభామూర్తి, మాలి శంకర్ రెడ్డి, శ్రీలత, లాక్ ప్రకాష్, పాపయ్య, ప్రభాకర్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, లచ్చిరెడ్డి, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తీరని గొల్లకురుముల గోస

### -పథకం కొనసాగేందుకై స్పష్టత ఇవ్వని ప్రభుత్వం

### -బ్యాంకులోనే మూలుగుతున్న 1.9కోట్ల లబ్ధిదారుల కాంట్రిబూషన్

*గుండాల, ప్రభాతవార్త :*

గొల్లకురుమలకు పంపిణీ చేయాల్సిన జీవాల పంపిణీ కార్యక్రమంపై కొత్త ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడంతో గొల్లకురుములు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. గొర్రెల యూనిట్ల కోసం జీవాల కాపరులు పుస్తె,పోగులను తాకట్టు పెట్టి దొరికిన చోట్టెల్లే అప్పు సప్పు చేసి లబ్ధిదారులు తమ కాంట్రీబూషన్ కింద ఒక్కొక్కరూ రూ.43,753 చొప్పున డీడీలు చెల్లించి 9మాసాలు గడిచిపోతున్నాయి. సదరు నిధులు ప్రస్తుతం ప్రభుత్వం



ఖజానాలోనే మూలుగుతున్నాయి. నిత్యం గొర్రెల పంపిణీ కోసం జీవాల కాపరులు జిల్లా అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూ అరిగోసలు పడుతున్నా కనికరం చూపే నాధుడే కారువయ్యాడు. ఇదిలా ఉండగా గొల్ల కురుమల సంక్షేమానికి గత ప్రభుత్వంలో గొర్రెల పంపిణీ పథకానికి 2017వ సంవత్సరం శ్రీకారం చుట్టారు. ఆరేండ్లు గడిచిపోతున్నా జీవాల పంపిణీ



కార్యక్రమం ముందుకు మూడు అడుగులు, వెనుక ఆరు అడుగులు అన్న చందంగా తయారైంది. యాదాద్రి జిల్లాలో 34,450 మంది లబ్ధిదారులను గుర్తించారు. తొలి విడత 18,655 మంది లబ్ధిదారులకు యూనిట్లను పంపిణీ చేశారు. రెండవ విడత 18,655 మంది లబ్ధిదారులకు యూనిట్లు పంపిణీ చేయాల్సి ఉంది. కాగా ఇందులో 3,132 మంది లబ్ధిదారులు డీడీలు చెల్లించగా .. అందులో 2,790 మంది లబ్ధిదారులకు గొర్రెల యూనిట్లను పంపిణీ చేశారు. డీడీలు చెల్లించిన మరో 340 మంది లబ్ధిదారులు గొర్రెల యూనిట్ల కోసం సుమారు 9 నెలలుగా గ్రామాల్లోకి వచ్చే అధికారులను తమ గోడు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోవడంతో యూనిట్లు ఇవ్వకపోయినా పర్వలేదంటూ తమ డీడీ డబ్బులు తమకు ఇవ్వాలంటూ ఏకంగా

జిల్లా కేంద్రంలోని పశుసంవర్ధకశాఖ కార్యాలయం ఎదుట ఆందోళణ కార్యక్రమాలు చేపట్టిన ఫలితం లేకుండా పోయింది. ప్రభుత్వం చేతి వృత్తులకు చేయూత ఇవ్వాలనే మహోన్నత లక్ష్యంతో జీవాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తే ఎన్నికల కోడ్ ఫలితంగా జీవాల పంపిణీని గత 5 మాసాలుగా నిలిపివేసింది. ఫలితంగా ఒక్కొక్క లబ్ధిదారుడు రూ.43,750ల చొప్పున కాంట్రీబూషన్ రూపంగా చెల్లించిన రూ.1,49,00,000 నిధులు ప్రభుత్వ ఖజానాలోనే మూలుగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జీవాల పంపిణీ కార్యక్రమంపై స్పష్టత ఇస్తూ హరిగోసలకు గురవుతున్న జీవాల కాపరులను ఏ మేరకు హక్కున చేర్చుకుంటారో వేచి చూడాల్సిందే.

# అర్చకుల వేతనాల విడుదల పట్ల ఆలయాల్లో పూజలు

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*

రా ష్ట్ర ప్రభుత్వం అర్చకుల పెండింగ్ వేతనములు విడుదల చేయడంపట్ల గురువారం నేరేడుచర్ల పట్టణ ప్రధాన కూడలిలో ఉన్న అయోధ్య రామాలయంలో ధూప దీప నైవేద్య అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ధూప దీప నైవేద్య అర్చకసంఘం రాష్ట్ర వరి కింగ్ ప్రెసిడెంట్ అన్నంభోట్ల ఫణికుమార్‌శర్మమాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 6,500మంది అర్చకులు 7 నెలల పెండింగ్ వేతనాలు విడుదల చేసి గ్రామీణ ప్రాంతాలలో ఉన్న అర్చక కుటుంబాలను ఆదుకున్నందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారులు హర్కర్ వేణుగోపాలరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇరువంటి శ్రీనివాసశాస్త్రి, నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు మండల అధ్యక్షులు హరి సురేష్‌కుమార్‌శర్మ, కొంపెల్లి కృష్ణారావు, ధర్మవరపు సీతారామారావు, ఉపాధ్యక్షులు నాగులపాటి రాఘవశర్మ, పరాశరం రమణభట్టర్, ఫణికుమార్ ఆచార్యులు, కార్యదర్శులు కిశోరాచార్యులు, రవికుమార్, సాయికిరణ్‌శర్మ, నాగులపాటి రమణాకర్‌రావు అర్చకులు పాల్గొన్నారు.






# ప్రమాదవశాత్తు రైస్ మిల్ దినసరి కూలి మృతి

*వేములపల్లి, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :*

రైస్ మిల్లులో దినసరి కూలి మెట్లపై నుంచి కిందపడటంతో మృతి చెందిన సంఘటన గురువారం మండలంలోని శెట్టిపాలెం గ్రామ శివారులో చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వేములపల్లి మండల కేంద్రానికి చెందిన మిర్యాల రంగయ్య(60) శెట్టిపాలెం గ్రామ సమీపంలోని సంతోష్ రైస్ మిల్లులో దినసరి



కూలిగా పనిచేస్తున్నాడు. రైస్ మిల్లులో మెట్లపైకి ఎక్కి దుమ్ము దులుపుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారీ మెట్లపై నుండి కింద పడటంతో తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుమారుడు మిర్యాల వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడకు తరలించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసు జామ్దార్ సామెలు తెలిపారు.

# హుజూర్‌నగర్ మార్కెట్ కమిటి పాలకవర్గం ఎంపిక కోసం కాంగ్రెస్ కమిటి

*హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*

నియోజకవర్గ కేంద్రమైన హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ మరియు డైరెక్టర్లను ఎంపిక చేసేందుకు రాష్ట్ర నీటిపారుదల, పౌరసంఘరాలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియోజకవర్గ నాయకులతో ఒక ఎంపిక కమిటీని నియమించారు. ఈ కమిటీలో పిసిసి సభ్యులు దొంగరి వెంకటేశ్వర్లు కన్వీనర్‌గా, సభ్యులుగా




నియోజకవర్గంలోని పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిపిలైన తన్నీరు మల్లికార్జున్, భూక్యా మంజునాయక్, కాకునూరి భాస్కర్‌రెడ్డి, నరాల కొండారెడ్డి, కొట్టె సైదేశ్వరరావు, చాగంరెడ్డి గోవిందరెడ్డితోపాటు మున్సిపాల్టీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్‌లను ఏర్పాటు చేస్తూ మంత్రి ఉత్తమ్ ఆదేశాలిచ్చారు. కమిటి శుక్రవారం మధ్యాహ్నాం 3గం.లకు హుజూర్‌నగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశమై చర్చించి నూతన పాలకవర్గం సభ్యులను, చైర్మన్‌ను నిర్ణయించి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఎంపిక చేసిన సభ్యుల పేర్లను నివేదిస్తారు.

# విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు

*పెద్దఅడిశర్లపల్లి,పిబ్రవరి22,ప్రభాతవార్త:*

విద్యుత్ అధికారి విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు అయిన సంఘటన గురువారం నాడు మండలంలో చోటుచేసుకుంది,గుడిపల్లి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని అంగడిపేట సబ్ స్టేషన్ యందు లైన్‌మేన్‌గా విధులు నిర్వహించుతున్న శేఖర్‌కు దుబ్బాతండా లో కరెంటు స్తంబముపైన మంటలు వస్తున్నాయని సమాచారం రాగా లైన్‌మేన్ శేఖర్ సంఘటన స్థలాన్నికి చేరుకొని విధులు నిర్వహిస్తుండగా రమావత్ లక్ష్మా తండ్రి స్వామి అనే వ్యక్తి లైన్‌మేన్ ను ఆకారణంగా ధూశిస్తూ విధులకు ఆటంకం కలిగించాడన్ని లైన్‌మేన్ శేఖర్ గుడిపల్లి పోలీసు స్టేషన్ యందు ఫిర్యాదు చేశారు,శేఖర్ ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గుడిపల్లి ఎస్ఐ నర్సింహులు తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తే సంబందించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

## ప్రతి విద్యార్థి లక్ష్య సాధనతో కష్టపడి చదవాలి:
## పూర్ణ శశికాంత్, ప్రిన్సిపాల్ వైబి శ్యామలత

తుంగతుర్తి, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త:



ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, లక్ష్య సాధనతో కష్టపడి చదివితేనే విజయం సాధించగలరని పూర్ణ శశికాంత్, ప్రిన్సిపాల్ వైబి శ్యామలత అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం ప్రగతిశీల తలిదం డ్రుల కమిటీ అధ్యక్షులు పోలేపాక రామచంద్రు ఆధ్వర్యంలో విద్యార్థులకు కేరీర్ గైడెన్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంత మంది విద్యార్థుల్లో ఒక డాక్టర్ కావాలన్నా, ఒక ఇంజనీర్ కావాలన్నా, ఒక టీచర్ కావాలన్నా, ఒక లాయర్ కావాలన్నా, ఒక పోలీస్ కావాలన్నా ప్రతి ఒక్క విద్యార్థి లక్ష్య సాధనతో కష్టపడి చదివితే సాధించవచ్చు అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి కష్టం, ఇష్టం, ప్రతిభ కనబడితేనే విద్యార్థులకు విజయావకాశాలు దక్కుతాయని అన్నారు. విద్యార్థి దశ నుంచే ఉన్నత విలువలతో కష్టపడి మంచి స్థాయికి ఎదగాలని, భవిష్యత్తుకు ఆసరాగా నిలిచి ప్రతిభావంతులుగా నిలవాలని సూచించారు. విద్యార్థులు అనుకున్నది సాధించాలంటే మనస్సును అదుపులో ఉంచి పాఠశాల స్థాయి నుంచే ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేసి మంచి నైపుణ్యం ద్వారా ప్రతిభావంతులుగా నిలవాలన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా దృఢ సంకల్పంతో వాటిని అధిగమించి ఆసక్తి ఉన్న రంగాలలో ముందుకు సాగడం ద్వారా మంచి ప్రతిభావంతులు కావచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పీపీఎల్ రా ష్ట్ర అధ్యక్షులు మచ్చ నరసయ్య, జిల్లా సె క్రటరీ కొండగడుపుల ఎల్లయ్య, వైస్ ప్రిన్సిపాల్ స్రవంతి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు బీవీ నాయక్, హసిన, నాగలక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేసిన ట్రాక్టర్ పట్టివేత

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** గురువారం ఉదయం 5గంటల సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు కొండమల్లేపల్లిలో దేవరకొండ రోడ్డు తహసీల్దార్ ఆఫీస్ దగ్గర అక్రమంగా మైనింగ్ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక లోడుతో వస్తున్న ఒక ట్రాక్టర్‌ను పట్టుకోవడం జరిగిందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా అక్రమగా ఇసుక రవాణా చేయుచున్న ట్రాక్టర్ యజమానులకు పోలీస్ వారి తరపున హెచ్చరిక ఏమనగా నిబంధన విరుద్ధంగా అక్రమ రవాణా చేస్తే పట్టుకుని కేసులు నమోదు చేసి ట్రాక్టర్‌ను సీజ్ చేస్తామని పోలీసులు తెలిపారు.

## స్వామివారిని దర్శించుకున్న సీఎం సతీమణి గీతారెడ్డి, కుటుంబ సభ్యులు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలో గురువారం సాయంత్రం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులకు అర్చకులు ఆలయ సంప్రదాయ స్వాగతం పలికారు. గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వచన అర్చకులు నిర్వహించి శ్రీ స్వామివారి ప్రసాదం అందజేశారు. సీఎం రేవంత్ రెడ్డి సతీమణి గీతారెడ్డితో పాటు కూతురు, అల్లుడు, కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.



# దేవాలయాలతోనే మానసిక ప్రశాంతత

..మాజి మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

..రెండవరోజు కొనసాగిన సమ్మక్క సారలమ్మ జాతర

...కోలాట క్రీడలను ప్రారంభించిన మాజి మంత్రి

...2 లక్షల వ్యయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన దేవిరెడ్డి బ్రదర్స్

..ప్రత్యేక పూజలు,నిలువెత్తుబంగారం అందించిన మాజి మంత్రి

పెన్‌పహాడ్,22ఫిబ్రవరి,ప్రభాతవార్త:



దేవాలయాలు మానసిక ప్రశాంతతను అందిస్తాయని మాజి మంత్రి, కాంగ్రెస్‌పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామ శివారులో కొండల మధ్య వెలసిన గిరిజనుల ఆరాధ్య వన దేవతలైన సమ్మక్క సారలమ్మ జాతర గురువారం రెండో రోజు కొనసాగింది.జాతరకు విచ్చేసిన మాజి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి నిలువెత్తు బంగాన్ని అందించారు. ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఆయనను ఘన సన్మానం చేశారు. తెలుగు రాష్ట్రాల స్థాయి మహిళ కోలాట పోటీలను మాజి మంత్రి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతలను పూజించడం అనాదిగా వస్తుందని,సమ్మక్క సారలమ్మ జాతరను ఇంత ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందనన్నారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మామిడి వెంకన్న కోరిక మేరకు ఆలయం వద్ద సిసిరోడ్లను ఏర్పాటు చేసి భక్తుల సౌకర్యార్థ్యం ఆలయం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జాతర సందర్భంగా గ్రామానికి చెందిన దేవిరెడ్డి బ్రదర్స్ రెండు లక్షల వ్యయంతో జాతరకు విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అన్నవితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి ఛైర్మన్ నాతాల వెంకట్‌రెడ్డి, మాజి మార్కెట్ ఛైర్మన్ తూముల భుజంగరావు, మాజి సర్పంచ్ బండి ధనమ్మ రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు, జిల్లా నాయకులు వేనారెడ్డి, ఆలయ కమిటి సభ్యులు బొల్లికొండ వీరస్వామి,బండి మధు సూదన్‌రెడ్డి, బెల్లంకొండ శ్రీరాములు, వర్కాల అంజయ్య,గుత్తికొండ రామ్‌రెడ్డి, బండి రవీందర్‌రెడ్డి, కుందూరి వెంకట్‌రెడ్డి, దేవిరెడ్డి మధు సూదన్‌రెడ్డి, బచ్చలకూరి జానయ్య, వీరారెడ్డి, మురళి, అంజయ్య, గోపయ్య రామయ్య,ఆర్తి కేశవులు, నారాయణ,ప్రవీణ్‌రెడ్డి, దొంగరి సైదులు, ధరావత్ నగేష్, రవీందర్ నాయక్, సునావత్ మంచా, సునావత్తు నరేస్, భూక్యా నాయక్, జామ,గోవింద్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్ యూనిట్స్‌తనిఖీ

పెన్‌పహాడ్,22ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని రైతు వేదికనందు ప్రభుత్వం అందించిన వీడియో కాన్ఫరెన్స్ యూనిట్స్‌ను జిల్లా వ్యవసాయ అధికారి జి.శ్రీధర్‌రెడ్డి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వీడియో కాన్ఫరెన్స్ యూనిట్‌లు జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల పరిధిలో ఒక క్లస్టర్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని,అందులో భాగంగా కోదాడ కాపుగల్ క్లస్టర్,సూర్యాపేటకు పెన్‌పహాడ్,తుంగతుర్తికి వర్ధమాన్‌కోట,హుజూర్‌నగర్‌కు పాలకీడు ,గుడుగుండ్లపాలెం క్లస్టర్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటిని ఈ నెల 24న ట్రయల్ రన్ చేయనున్నట్లు తెలిపారు.వీటి ద్వారా రైతులకు నేరుగా సలహాలు,సూచనలు శాస్త్రవేత్తలనుండి, ప్రభుత్వం నుండి వచ్చే లబ్ధి గురించి క్లస్టర్ పరిధిలోని రైతులందరికీ ఈ దూరదృష్టి మాధ్యమం ద్వారా ఉపయోగపడుతుందని తెలిపారు. అదేవిదంగా సూర్యాసేట జిల్లా పరిధిలోని పంట నమోదు కార్యక్రమం ద్వారా వరి పంట 381462 ఎకరాలు పూర్తయిందన్నారు. పిఎం కిసాన్ పథకం ద్వారా త్వరితగతిన ఈ కెవైసిని పూర్తి చేయాలని వ్యవసాయ విస్తరణ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.కృష్ణ సందీప్, వ్యవసాయ విస్తరణ అధికారులు సంద్య, మనోజ్, గోపి,తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కవలల దినోత్సవ వేడుకలు

...చూడ ముచ్చట కవలలు

..ఒకే రూపంతో జన్మించి ప్రత్యేక గుర్తింపు



**చింతపల్లి,22 ఫిబ్రవరి,ప్రభాతవార్త:** సృషి ఎన్నో వింతలు,అద్భుతాలకు నిలయం. వాటిలో కవల పిల్లల జన్మ ప్రత్యేకం.ఒకే రూపంలో జన్మించిన కవలలు సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తుంటారు.ఒకే రోజు నిముషాల వ్యవధిలో ఒకే రూపంతో జన్మించిన కవలలు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంటారు. ముద్దలొలికే మోముతో ,అబ్బురపరిచే చేష్టలతో ఆకట్టుకునే ఆటపాటలతో అలా అందరినీ అట్టే ఆకట్టుకుంటారు. చిన్న చిన్న తేడాలతో జన్మించిన వారి చిన్నవారెవరో,పెద్ద వారెవరో తెల్చుకోలేక ఒక్కోసారి తల్లిదండ్రులే తికమక పడుతుంటారు. అయితే అటువంటి కవలలకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల ఆనందానికి అవధులు ఉండవు.పిల్లలకు సరిసమాన ప్రేమను పంచుతూ అపు రూపంగా చూసుకుంటారు.కవలలుగా జన్మించడం చాలా థ్రిల్‌గా ఉంటుందని చాలామంది అభిప్రాయ పడుతుంటారు.కవలల గురించి తెలియజేసే శాస్త్రాన్ని జెమాలజీ అంటారు.ఏటా ఫిబ్రవరి 22న అంతరాజ్జతీయ కవలల దినోత్సవంగా జరుపు కుంటాం. చింతపల్లి మండలం లో అంతర్జాతీయ కవలల దినోత్సవాన్ని గురువారం కవలలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రానికి చెందిన ఇటికాల మంజుల వాణి లక్ష్మణ్, దంపతుల కుమార్తెలు సుస్మిత ,మహిత కవలలు ఈ వేడుకలు నిర్వహించారు. సుస్మిత హైద్రాబాద్‌లోని ఓ కళాశాలలో ఎంఎస్ బిఎస్ చేస్తుండగా, మహిత డాక్టర్ కావాలనే ఉద్దేశంతో నీట్‌లో శిక్షణ తీసుకుంటుంది. ఈ ఇరువురు చిన్నప్పటినుండి చదువులో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ మండల ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. అదేవిదంగా భోగరాజు సుదర్శన్, మనీష దంపతుల కుమార్తెలు శ్రీతిక, శ్రీతిజ కవలలుగా జన్మించి నర్సరీ చదువుతున్నారు.

## అగ్రో ఫ్రెడ్ కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

...ఎమ్మెల్యే మందుల సామెల్

నూతనకల్,22 ఫిబ్రవరి,ప్రభాతవార్త:

అగ్రో ఫ్రెడ్ కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అగ్రో ఫెడ్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులకు అతి తక్కువ ధరలకు ఎరువులను ,మందులను అందజేసే ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ,తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు గడించాలని సూచించారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు జైనాబి ఇటీవల మృతి చెందగా, వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ ఛైర్మన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి,ఎంపిటిసి పన్నాల రమా మల్లారెడ్డి,కంపెనీ సిఈవో రమేష్,చంద్రశేఖర్, చిత్తలూరి నారాయణ గౌడ్, సైదులుగౌడ్, దామోదర్ నాయక్, మోహన్ రావు, రామ చందర్, ఓవో మురళిబాబు, ఆర్టీకల్చర్ అధికారి స్రవంతి, పాల్గొన్నారు.



# భక్తుల పూనకాలు, బోనాలు, నృత్యాలు, డప్పు చప్పుళ్ల మధ్య గద్దెనెక్కిన సమ్మక్క

## చల్లూరులో తూర్పు ఊరగుట్ట నుండి బయలుదేరిన సమ్మక్క.. 20వేలకు పైగా హాజరైన భక్త జనం, నేడు మొక్కులు

**రాజాపేట, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :** రాజాపేట మండలం మూడు చోట్ల గురువారం సమ్మక్క సారలమ్మ జాతరలో భాగంగా సమ్మక్క గద్దె పైకి వచ్చింది. చిన్న మేడారం, చల్లూరు యాదాద్రి మేడారం, లక్ష్మక్కపల్లి గ్రామాలలో ఈ జాతరలు కొనసాగాయి. మొదటిసారి జాతర జరుగుతున్నప్పటికీ రెండు రోజులలో 20వేల మంది భక్తులు చల్లూరు జాతరకు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. చల్లూరు గ్రామ సమీపంలోని తూర్పు ఊర గుట్ట నుండి సుమారు 8వేల మంది పరిసర 11 గ్రామాల నుండి భక్తులు రాగా కుంకుమ భరిణ రూపంలో అమ్మవారు ఊరేగుతూ గద్దెపైకి వచ్చారు. బోనాలు, పూనకాలు, నృత్యాలు, డప్పు చప్పులతో వేలాది మంది రాగా సమ్మక్క వనం నుండి జనంలోకి వచ్చింది. జై సమ్మక్క తల్లి అంటూ భక్త జనులు అహంకారాలు చేయగా పూజారులు, నిర్వాహకులు పూజలు చేసిన అనంతరం అమ్మవారు గద్దపై కొలువుదీరారు. తల్లి కూతుర్ల రాకతో చల్లూరు యాదాద్రి మేడారం ప్రాంగణం జనసంద్రమైపోయింది. ఈ సందర్భంగా నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అనేక సదుపాయాలు చేశారు. పలువురు ప్రముఖులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనేకమంది తమ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక గుడారాలు వేసుకొని బస చేశారు. నిర్వాహకులు భక్తులకు ఉచిత రవాణా, ఉచిత వైద్యం, విద్యుత్ సరఫరా, స్థలాల కేటాయింపు ప్రసాద వితరణ కార్యక్రమాలను చేపట్టడంతో పాటు మంచినీటి సరఫరా కూడా ఇలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. కలియుగ దేవతలు సమ్మక్క సారలమ్మలు గిరిజనులకే కాక అందరికీ దైవమని, తెలుగు సాంప్రదాయాలకు ఈ జాతర గొప్ప ఉదాహరణతో పాటు అన్ని వర్గాల కలయికకు సమాజ స్ఫూర్తికి ఎంతో దోహదపడుతుందని పలువురు అన్నారు. శుక్రవారం మొక్కులు కార్యక్రమం ఉంటుందని, శనివారం తల్లికూతురుల వన ప్రవేశంతో జాతర ముగుస్తుందని నిర్వాహకులు చెప్పారు. చల్లూరు గుట్టలపైన వెలిసిన సమ్మక్క సారలమ్మల దర్శనం ఎంతో సంతోషంతో పాటు ఆహ్లాద వాతావరణం ఉండడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. చల్లూరు సమ్మక్క సారలమ్మ జాతరకు శుక్రవారం వరకు 50వేల మంది భక్తులు వచ్చే పరిస్థితులు ఉండడంతో నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. పాఠశాలలకు స్థానిక సెలవు ప్రకటించారు.





## విద్యాశాఖలో సిఆర్పిల పాత్ర కీలకం

### జిల్లా విద్యాశాఖ అధికారి బి.బిక్షపతి

**శాలిగౌరారం, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :** విద్యాశాఖ అమలు చేసే ప్రతి కార్యక్రమాన్ని క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ (సీఆర్‌పి)లు ఎంతో బాధ్యతతో కృషి చేస్తున్నారని నల్గొండ జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. సీఆర్‌పీల అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర డైరీని జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యాశాఖ అమలు చేసే ప్రతి కార్యక్రమంలో సిఆర్‌పిల పాత్ర చాలా కీలకమని, బడిబాట పిల్లలను బడిలో చేర్పించడం, క్షేత్రస్థాయి పాఠశాలల్లో పర్యవేక్షణ, పుస్తకాల పంపిణీ, మధ్యాహ్న భోజన అమలు, కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహణకు సహకరించడం లాంటి ఎన్నో పనులు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి రామచంద్రనాయక్, సీఆర్‌పీ టీఎస్ రాష్ట్ర కోశాధికారి కంచర్ల మహేందర్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మొలుగూరి కృష్ణ, చందపాక నాగరాజు, జిల్లా కోశాధికారి బొమ్మరగోని సైదులు, జిల్లా గౌరవ అధ్యక్షులు కునుకుంట్ల కొండయ్య, మాజీ అధ్యక్షులు యర్రమల్ల నాగయ్య, సలహాదారులు సత్యనారాయణ, వెంకట కృష్ణ, ఉపాధ్యక్షులు వేముల నాగయ్య, శ్రీనివాస్, స్వామి, గోవింద్ పాల్గొన్నారు.



## నాగార్జునసాగర్ డ్యామ్ మరమ్మత్తు పనులను పరిశీలించిన కెఆర్ఎంబి అధికారులు



**నాగార్జునసాగర్, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ డ్యామ్ మరమ్మత్తుల పనులను పరిశీలించిన కెఆర్ఎంబి సూపరింటెండెంట్ ఇంజనీర్ వరలక్ష్మి ఇతర అధికారులు గురువారం నాగార్జునసాగర్ డ్యామ్ నీటిపారుదల శాఖ అధికారి సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ మల్లికార్జున్‌రావు ఆధ్వర్యంలో డ్యాం మరమ్మతులను కెఆర్ఎంబి సూపరింటెండెంట్ ఇంజనీర్ వరలక్ష్మి ఇతర అధికారులకు పర్యటనలో భాగంగా వివరించారు. నేడు రేపు నాగార్జునసాగర్ డ్యాంపై చేపడుతున్న మత్తు మరమ్మత్తు పనులను పరిశీలించనున్న కెఆర్ఎంబి అధికారులు ప్రతి సంవత్సరం వర్షకాలంకి ముందస్తుగా డ్యాం మరమ్మత్తులు పనులు తెలంగాణ ప్రభుత్వం చేపడుతుండగా ఈ ఏడాది ఆంధ్ర సరిహద్దు అంటూ ఘర్షణ కారణంగా మరమ్మత్తులు నిలిచిపోవడంతో కెఆర్ఎంబి జోక్యంతో మరమ్మత్తులు ఎలాంటి అభ్యంతరాలు లేకుండా చేస్తున్నట్లు కెఆర్ఎంబి అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఏఈ కృష్ణయ్య, డి సుదర్శన్‌రావు, డ్యాం భద్రతా ఎస్‌పిఎఫ్ అధికారులు ఆర్ఐ భాస్కర్‌రెడ్డి ఎస్ఐ విజయ్‌కుమార్ ఏఎస్ఐ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్ మున్సిపాలిటీకి రూ.1.50 కోట్ల అభివృద్ధి నిధులు

### నిధులు మంజూరు చేసిన మంత్రి ఉత్తమ్

**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త** హుజూర్‌నగర్ మున్సిపాల్టీపరిధిలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.1.50 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు చేసింది. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ నిధులను మంజూరు చేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి తెలిపారు. ఈ అభివృద్ధి నిధులతో మున్సిపాల్టీ పరిధిలో పలు అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టి హుజూర్‌నగర్ మున్సిపాల్టీని జిల్లాలోనే ఆదర్శవంతమైన మున్సిపాల్టీగా తీర్చిదిద్దుతామని ఆమె తెలిపారు. నిధులు మంజూరు చేసిన మంత్రి ఉత్తమ్‌కు మున్సిపాల్టీ పాలకవర్గంపక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



**మఠంపల్లి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మీసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తులనడుమ అర్చకులు శాస్త్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వాహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణ చార్యులు, లక్ష్మి న ర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రూ.2603.67 కోట్లతో ఆర్థిక సంవత్సరం బడ్జెట్ సమావేశం



**ఆలేరు, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :** ఆలేరు నగర పురపాలక సంఘం సంబంధించి 2024-25 సంవత్సరానికి గాను బడ్జెట్ మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. గురువారం ఆలేరు మునిసిపల్ కార్యాలయంలో బడ్జెట్ సమావేశం జరిగింది. మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మున్సిపల్ కమిషనర్, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆలేరు మున్సిపాలిటీకి సంబంధించి 2024-25 సంవత్సరానికి గాను రూ.2603.67 కోట్ల అంచనా బడ్జెట్‌ను మునిసిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకొని మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అధికారులు సకాలంలో ప్రాపర్టీ, నల్లా పన్నులను వసూలు చేసి ఆదాయం పెంచడంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి, కౌన్సిలర్లు బేతి రాములు, రాయపూరం నర్సింహులు, కందుల శ్రీకాంత్, దాసి నాగలక్ష్మి, మొర్రాల సునీత, ఎర్ర దయమని, కోఆప్షన్ మెంబర్ సీసా రాజేష్, బింగి లత తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాపై సమీక్ష

**బీబీనగర్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త** విద్యుత్ సరఫరాపై డిప్యూటీ సిఎం, విద్యుత్ శాఖా మంత్రి, ట్రాన్స్‌కో సిఎండిల ఆదేశాల మేరకు శుక్రవారం విద్యుత్ సరఫరాపై అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ ఇడుకుడి శ్రీనాథ్ బీబీనగర్, బొమ్మలరామారం మండలాల విద్యుత్ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కరెంటు సరఫరాలో జరిగే అంతరాయాలను తొందరగా పరిష్కరించి వినియోగదారులకు రపతి ఒక్కరూ అందుబాటులో ఉండాలన్నారు. గత వేసవి కాలంలో కంటే ఈ వేసవిలో నాణ్యమైన విద్యుత్ ఇచ్చి పంటలు ఎండిపోకుండా చూడాలన్నారు. అలాగే రాత్రి వేళల్లో కూడా బ్రేక్‌డౌన్ అయితే ప్రతి ఒక్క ఉద్యోగి హెడ్ క్వార్టర్‌లో ఉండి తొందరగా లైన్ క్లియర్ చేయాలన్నారు. ఈ సమావేశంలో బీబీనగర్ సబ్ డివిజన్ ఇంజనీర్ ఆర్.కృష్ణయ్య, బొమ్మల రామారం, బీబీనగర్ మండలాల అసిస్టెంట్ ఇంజనీర్లు సాయిదీప్, మనోహర్‌రెడ్డి, విద్యుత్ ఉద్యోగులు తదితరులున్నారు.